నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com

## కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ బొళ్ళారం బిక్షపతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు హార్డ్ వర్క్ చేయాలని, ఎలాంటి భయాందోళనకు గురికావద్దని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తదుపరి తరగతి గదులను, వంటశాలను, పరిసరాల పరిశుభ్రతను ,విద్యాలయంలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ఎస్ఎస్సిలో 100శాతం ఉత్తీర్ణత కోసం ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్ళాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం కవిత, ఉపాధ్యాయులు క్రిష్ణవేణి, హిమబిందు, విమల, బ్యేలారాణి, పుష్పలత పాల్గొన్నారు.

## ఐడియల్ చైర్మెన్ సదానందరెడ్డి మృతి

నవతెలంగాణ-చిట్యాల



ఐడియల్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ ప్రొద్దుటూరు సదానందరెడ్డి గురువారం అకాలంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లో గురువారం నాడు తెల్లవారు జామున మృతి చెందారని తెలిపారు.సదానందరెడ్డి మరణం యాజమాన్యాలకే కాకుండా కార్మికవర్గానికి కూడా తీరని లోటన్నారు. వారి కుటుంబానికి తమ సంఘం ద్వారా ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

# జననేతగా నిలిచిన గాదె శ్రీనివాస్‌రెడ్డి





- అమరుల ఆశయాల సాధనకు ప్రజా పోరాటాలు
- పేదల కోసం పోరాడేది ఎర్రజెండానే
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- మిర్యాలగూడలో బైక్ ర్యాలీ, గాదె శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

43 ఏండ్ల క్రితం కాంగ్రెస్ గుండాల చేత హత్య గావించబడిన గాదె శ్రీనివాస్ రెడ్డి నేటికీ జననేతగా నిలిచిపోయారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ సందర్భంగా పట్టణంలోని ఈదులగూడెం వద్ద సుందరయ్య విగ్రహానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. అక్కడే సీపీఐ(ఎం) జెండాను పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. అనంతరం రాజీవ్ చౌక్ మీదుగా రామచంద్ర గూడెం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గాదె శ్రీనివాసరెడ్డి చేసిన పోరాటాలు కార్యకర్తల్లో స్ఫూర్తిని రగిలించాయని చెప్పారు. శ్రీనివాస్ రెడ్డి ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దాడులు నిర్బంధాలు ఎర్రజెండాకు కొత్త కాదని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు చేయాలన్నారు.

**దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుంది: సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా ఉందని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఎర్రజెండదన్నారు. ఎంతమందిని హత్య చేసిన ఎర్రజెండాను అడ్డుకోలేరని చెప్పారు. భూస్వామ్యులను ఎదుర్కోవడంలో గాదె శ్రీనివాస్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. మిర్యాలగూడలో పార్టీ నిర్మాణం కోసం తన ప్రాణ త్యాగాలను చేశారని గుర్తు చేశారు ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు నడవాలని పిలుపునిచ్చారు ఆయన సాధన కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. పేదల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని చెప్పారు.

**శ్రీనివాస్ రెడ్డి త్యాగం మరువలేనిది: జూలకంటి**

ఆనాడు పార్టీ నిర్మాణం కోసం శ్రీనివాస్ రెడ్డి చేసిన త్యాగం నేటికీ మరువలేనిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. 45 ఏండ్ల క్రితం మిర్యాలగూడలో పార్టీ నిర్మాణం కోసం గాదె శ్రీనివాసరెడ్డి అనేక త్యాగాలు చేశారన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం తపించే వారిని దాడులు నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసేవారని గుర్తు చేశారు. కుటుంబాన్ని పిల్లలను వదిలేసి ప్రజల కోసం పనిచేశారని ఆయన నిర్మించిన ఉద్యమాలే నేటికీ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎర్రజెండా నిలిచిందన్నారు. శ్రీనివాస్ రెడ్డిని హత్య చేస్తే మిర్యాలగూడలో ఎర్రజెండా ఉండాలని ఆనాడు కాంగ్రెస్ నాయకులు భావించారని ఆ కోణంలోని అతని హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించి, పార్టీ నిర్మాణానికి ఎంతో ఉపయోగపడిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

**ఎర్రజెండానే ఊపిరిగా నిలిచారు: మల్లు లక్ష్మీ**



గాదె శ్రీనివాస్ రెడ్డి ఎర్రజెండానే ఊపిరిగా నిలిచారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. గాదె శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆనాడు పార్టీ నిర్మాణం కోసం ఆయన చేసిన ఉద్యమాలు పోరాటాలు నేటి ప్రజలకు తెలుసుకొని చైతన్యవంతులై ప్రజా ఉద్యమాలకు పునాది వేయాలని పిలుపునిచ్చారు. గాదె శ్రీనివాసరెడ్డి పోరాటం వృధా కాదని ఆయన చూపిన మార్గంలోనే ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. నిరంతరం ప్రజల కోసం పరితపించారన్నారు. ఆయన భార్య పద్మ ఇప్పటికీ ప్రజల కోసం పనిచేయడం గొప్ప విశేషం అన్నారు. శ్రీనివాస్ రెడ్డి ఎత్తిన ఎర్రజెండాను రంగన్న భుజంపై వేసుకొని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. పేదల కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలన్నారు.

**ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలి : ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి**

మిర్యాలగూడలో ఎర్రజెండా నిలబెట్టినందుకు ఎన్నో దాడులను నిర్బంధాలను ఎదుర్కోవాల్సి వచ్చిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గాదె శ్రీనివాసరెడ్డితో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని ఆయన నిర్మించిన ప్రజా ఉద్యమం నేటికీ వర్ధిల్లుతుందన్నారు. పార్టీ నిర్మాణం, ఉద్యమం బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. కుటుంబం కంటే పార్టీకే పేద ప్రజలకే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆనాడు గ్రామీణ ప్రాంతాలలో ప్రజా ఉద్యమం బలంగా ఉండేదని కానీ నేడు బలహీన పడిందని శ్రీనివాసరెడ్డి ఇచ్చిన పోరాట స్ఫూర్తితో గ్రామాల్లో ప్రజా ఉద్యమాలు నిర్వహించి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని కోరారు.

**మార్పు కోసం ప్రజా ఉద్యమాలు: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

మార్పు కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా చరిత్ర త్యాగాలతో కూడుకున్నదని, ఎర్రజెండాకు నిలయంగా జిల్లా నిలబడిందని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలకు శీనన్న రాజ్యం పోశారని సమాజం మార్పు కోసం నిరంతరం పోరాటాలు చేశారని తెలిపారు. ఆయన చేసిన త్యాగాలు మరువలేనిదని ఆయన ఇచ్చిన పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. శీనన్న ఆశయాలను సాధించాలని కోరారు.

**జనం కోసమే జీవితాంతం : సతీమణి గాదె పద్మ**

తన భర్త గాదె శ్రీనివాస్ రెడ్డి జీవితాంతం జనం కోసమే పని చేశాడని సతీమణి గాదపద్మ అన్నారు. తన పెళ్లయిన కొత్తలో నిరంతరం ప్రజా ఉద్యమాలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ఇద్దరు చిన్న పిల్లలను ఎత్తుకొని మిర్యాలగూడకు వచ్చామని ఏనాడు కుటుంబం కోసం ఆలోచించలేదని నిత్యం ప్రజా సమస్యల కోసమే పోరాటాలు నిర్వహించాలని చెప్పారు. కుటుంబం ఆకలితో ఉన్న పట్టించుకోలేదని కార్యకర్తలు ఆకలితో ఉండకుండా నిరంతరం తాపత్రయం పడేవారని చెప్పారు. ఆయన చూపిన మార్గంని ఎంచుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేసినట్టు తెలిపారు జీవితాంతం ప్రజా ఉద్యమాలకు అంకితం అవుతామని చెప్పారు.

**కమ్యూనిస్టు నాయకుని కొడుకులుగా గర్విస్తున్నాం: కుమారులు ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి**

మా నాన్న కమ్యూనిస్టు నాయకుడుగా ఉండటం ఎంతో గర్విస్తున్నామని ఆయన ఆశయ సాధన కోసం తమ జీవితాన్ని ప్రజాపోరాటాలకు అంకితం చేస్తామని కుమారులు గాదె ప్రభాకర్ రెడ్డి, గాదె మధుసూదన్ రెడ్డిలు తెలిపారు. తమకు ఊహ లేనప్పుడే తమ తండ్రి హత్యకు గురయ్యాడని ఆనాటి నుంచి నేటి వరకు తన తల్లి తమ ఎదుగుదలకు ఎంతో కృషి చేసిందని గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్న చూపిన మార్గాన్ని తల్లి ఎంచుకొని ప్రజా సమస్యల కోసం నిరంతర శ్రమించినట్లు చెప్పారు. ఇప్పటికి తన తల్లి ఎర్రజెండాను వదలకుండా వృద్యాపంలో పనిచేస్తుందని చెప్పారు తన తండ్రి ఆశయాల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ ప్రజా ఉద్యమం బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

## డిండి ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం

- డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు రూ.6,190 కోట్లు కేటాయింపు పట్ల సీఎం రేవంత్ ండ్డి, మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండ జిల్లాలో కరువును శాశ్వతంగా పారద్రోలేందుకు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రూ.6,190 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రికి, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ జిల్లా ప్రజల పక్షాన గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలం ఫోర్ షోర్ నుంచి ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి, సింగరాజుపల్లి, ఎర్రవల్లి-గోకారం, గొట్టెముక్కల, ఇర్విన్, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్లను నింపి వచ్చే మూడేండ్లలో నల్లగొండ జిల్లాలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తామని ఆయన ప్రకటించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి దశబ్దాల సాగునీటి కరువును తరమేయడంతో పాటు, ఫ్లోరైడ్ తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నల్లగొండ జిల్లా ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చుతామని, నల్లగొండ జిల్లా నుంచి ఫ్లోరైడ్ ను శాశ్వతంగా తరమేస్తామని ఆయన చెప్పారు. ఇవ్వాల అధికారం పోయిందనే బాధలో కుటిల రాజకీయాల కోసం నల్లగొండ జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రతిపక్షాలు.. పదేండ్లుగా నల్లగొండ జిల్లా ప్రాజెక్టులను ఎందుకు పడావు పెట్టారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు నల్లగొండ ప్రజలను ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించినవారు, ఇక్కడి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకుండా.. అభివృద్ధికి ఆమడదూరం ఉంచిన నేతలంతా.. అధికారం పోవడంతో నల్లగొండ మీద పడ్డారని ఆయన ఎద్దేవా చేశారు. 70 శాతం పూర్తయిన ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను పదేండ్లలో ఎందుకు పూర్తి చేయలేదని ఆయన నిలదీశారు.మాది ప్రజల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వమని.. దశబ్ద కాలంగా అభివృద్ధికి దూరంగా ఉన్న నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజాప్రభుత్వం రావడంలో కీలకపాత్ర పోషించిన నల్లగొండ ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన ప్రకటించారు.

## కుక్కకాటు ,పాముకాటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కుక్కకాటు ,పాముకాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని, కుక్క,పాము కాటుకు గురైన వారికి వెంటనే వైద్యం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రికి సంబంధించిన వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు .ఇటీవల కాలంలో కుక్కకాటు ,పాముకాట్లు ఎక్కువ అయ్యాయని, అలాంటివారికి తక్షణ వైద్యసేవలు అందించి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల పై ఉందని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వా సుపత్రుల ద్వారా ప్రసవాల సంఖ్యను పెంచాలని ,మరీ ముఖ్యంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాత ,శిశు సంరక్షణ చర్యలు పకడ్బందీగా తీసు కోవాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. వైద్యులు, నర్సులు సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరుకావాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు గైర్హాజరవ్వవద్దని, ఒకవేళ గైరు హాజరై నట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని సౌకర్యాలను తదితరులను పరిశీలించారు.

## చేనేత బోర్డు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

- తెలంగాణ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్




చేనేత పవర్‌లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేనేత బోర్డు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలని తెలంగాణ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. ఈవిషయమై ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్‌లూమ్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ పవర్‌లూమ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలని కోరారు. కార్మికున్ని యజమానిగా చేసే వర్కర్ టు ఓనర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత, పవర్‌లూమ్ కార్మికుడికి రూ.5లక్షల పెట్టుబడి సహాయం అందించాలని, ఇండ్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులు విడుదల చేయాలని, ప్రతి కార్మికునికి జియో టాగ్ వేయాలన్నారు. ప్రతి చేనేత కార్మికునికి స్టాండ్ మగ్గాలు ఇవ్వాలని, రూ.లక్ష వరకు చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన కార్మికులందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ఇలాత్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కారం కొరకు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కందగట్ల గణేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాటి వెంకటేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు గంజి నాగరాజు, పవర్‌లూమ్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డందశరథ, చెరుకుసైదులు, సింగం శివ, కర్నాటి శ్రీరంగం, రాపోలువెంకటేశం, జెల్లానరసింహ, సింగం గిరి, మిరియాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాపురం గ్రామసభలో విచిత్రం

- బతికినోళ్ళను మరిచారు... సచ్చినోళ్లను చేర్చారు
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ పెదవి విరుపు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని వల్లభాపురం గ్రామసభ ఆద్యంతం రసాభాసగా మారింది. గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితా చదివి వినిపిస్తున్న సమయంలో విచిత్రం చోటుచేసుకుంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పథకానికి సంబంధించిన జాబితా లో ఉన్న పేర్లను చదివి వినిపిస్తున్నప్పుడు గ్రామానికి చెందిన కల్లేపల్లి సూరమ్మ పేరు చదువుతుండగా గ్రామసభలో నవ్వులు వెల్లివిరిసాయి. ఏడాదిన్నర క్రితం చనిపోయిన సూ రమ్మ పేరు జాబితాలో ఎలా చేర్చారని ప్రజలు ప్రశ్నించారు. బతికున్న వాళ్లను మరిచి చచ్చినోళ్ళను ఎలా చేరుస్తారని అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉన్న 306 మంది పేర్లు చదువుతుండగా ఈ జాబితా మొత్తం వద్దని ఇటీవల 26 మంది నుండి మీకు ఇల్లు మంజూరయింది.. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇవ్వాలని తీసుకున్న వారి జాబితాను చదివి వినిపించాలని పట్టుబట్టారు. ఇంతవరకు ఎవరి నుండి ఎలాంటి ఆధార కార్డులు, రేషన్ కార్డులు తీసుకోలేదని చెప్పడంతో గ్రామ సభల కొంత గందరగోళం చోటుచేసుకుంది. రేషన్ కార్డుల జాబితా చదువుతున్నప్పుడు కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి యాదగిరి, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ-నకిరేకల్



అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్లు చూడాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు చెప్పిన ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రూ.2 లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరారు.

## దశరథకు ఘన నివాళులు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ పట్టణం పానగల్ ప్రాంతానికి చెందిన దండెంపల్లి దశరథ సీపీఐ(ఎం) పానగల్ రెండో వార్డ్ శాఖ కార్యదర్శి భౌతిక దేహాన్నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, జహంగీర్ తుమ్మల పద్మ, దండంపెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కనగల్ మండలంలో కనగల్ గ్రామం, బచ్చనగూడెం గ్రామాలను గురువారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర. పవార్ సందర్శించి గ్రామ సభ కార్యక్రమాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్ పి శివరామిరెడ్డి. పాల్గొన్నారు


## మోహన్ భగవత్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-నకిరేకల్

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్ఎస్‌యూ ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్ మాట్లాడారు. స్వాతంత్ర్యసమరయోధుల పోరాటాలను అవమానిస్తూ దేశ సార్వభౌమత్యాన్ని దెబ్బతీసిన మోహన్ భగవత్‌పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ నాయకులు ఏకుల గణేష్, మహ్మద్ జానీ, కొణతం శౌర్య, మొబిన్, షేర్ పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) నాయకుని మృతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ పట్టణం, పానగల్ ప్రాంతానికి చెందిన దండెంపల్లి దశరథ (59) సీపీఐ(ఎం) పానగల్లు రెండో వార్డు శాఖ కార్యదర్శి గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. అతని మృతి వార్త తెలిసిన వెంటనే భార్య దండంపల్లి అనసూర్య కూతురు గుండగోని రాణి, అల్లుడు గుండెగోని భానుప్రసాద్, తమ్ముళ్లు దండంపల్లి సత్తయ్య-సరోజ, దండంపల్లి అనిల్-హరిత సంప్రదించగా వీరి నేత్రదానానికి అంగీకరించారు. మధ్యాహ్నం 12.00 గం. లకు నేత్రదానం చేయించారు.ఐ డొనేషన్ సెంటర్‌కు చెందిన టెక్నీషియన్ జానీ, చంద్రశేఖర్ చిరునోముల వీరి నివాసిత ప్రాంతానికి వెళ్లి కార్నియా అను కంటిపొరలను సేకరించారు.అనంతరం లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామెరయాదయ్య, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రమేష్, ఇతర సభ్యులు నేత్రదాతల కుటుంబసభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో దండంపెల్లి సత్తయ్య, సీపీఐ(ఎం) నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవతెలంగాణ-చింతపల్లి



ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ పత్రిక అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం ఆయన చింతపల్లి మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్లో భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ లో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి, అధికారులకు ఒక వారధిగా ఉన్నటువంటి దినపత్రిక నవతెలంగాణ దినపత్రికనే అన్నారు. ప్రజా పోరాటంలో ముందుండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే ఏకైక దినపత్రిక నవతెలంగాణ దినపత్రికను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్, సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, నర్సిరెడ్డి, నాదిరి రమేష్, మాస భాస్కర్, గడ్డం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కురుమేటి బజారు, రూప్ సింగ్ నాయక్, రవి నాయక్, పాండు నాయక్, రమేష్ గౌడ్, భాస్కర్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

నవతెలంగాణ -చింతపల్లి




అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని వింజమూరు, కురుమేడు గ్రామాలలో జరుగుతున్న గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. అర్హత గల ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వారన్నారు. ఎవరు అధైర్య పడద్దని, గతంలో దరఖాస్తు పెట్టుకున్నా పెట్టుకోకపోయినా, ఈ యొక్క ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఏ ఒక్కరూ అధైర్య పడుతుందని వారన్నారు. రైతు భరోసా 26 నుండి తప్పనిసరిగా రైతు ఖాతాలో జమ చేస్తారని వారు అన్నారు. సాగుకు పనికొచ్చే భూమికి మాత్రమే రైతు భరోసా పథకం వర్తింప చేస్తుందని, గుట్టలు నేలలు, రియల్ ఎస్టేట్ ప్లాట్ లకు రావని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ తాసిల్దార్ శర్మ, ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి మురళి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, సిరాజ్ ఖాన్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ కురుమేటి బజారు, మాస భాస్కర్,నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ నాది రమేష్, బుర్రి యాదయ్య గౌడ్, ముద్దం శేఖర్ గౌడ్, గౌని రవి గౌడ్, పెంటమల జంగయ్య పాల్గొన్నారు.

## ఎల్ఓసీ కాపీ అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన బత్తుల రాజు అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసీ నుండి మంజూరైన రూ.3 లక్షల కాపీని ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం తన నివాసంలో రాజు కుటుంబసభ్యులకు అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బొజ్జసుందర్, గాజుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## నేతాజీ ఆలోచనలు నేటి యువతకు ఆదర్శం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచనలు నేటి యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ జీవితం, ఆలోచనలు, విధానాలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఆజాద్ హింద్‌ఫౌజ్ ఏర్పాటు చేసి స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన కృషిని, పోరాటా స్ఫూర్తిని భావితరాలకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-హాలియ

క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత వస్తుందని మండల విద్యాధికారి కృష్ణమూర్తి అన్నారు. స్థానిక హాలియా మున్సిపాలిటీ పరిధిలోని టైం పాఠశాలలో నిర్వహించిన క్రీడలను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. క్రీడా రంగంలో రానించటం వల్ల వివిధ హోదాలలో ఉద్యోగ అవకాశాలు వున్నాయని వాటిని క్రీడాకారులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కత్తి కోటిరెడ్డి, మంద నరేందర్ రెడ్డి ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నిరుద్యోగ కళాకారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా పాలనలో పాటకు పట్టం కడుతూ ఉద్యమ కారులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని ఫిబ్రవరి 10న కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుట గురించి నకిరేకంటి కిరణ్ ఆధ్వర్యంలో నిరుద్యోగు కళాకారులు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిశారు. తెలంగాణ యుద్ధనౌక గద్దర్ కూతురు వెన్నెలకు సాంస్కృతిక సారధి చైర్మన్ ఇచ్చి గౌరవించడం గద్దర్ పేరు మీద అవార్డ్స్ ఇవ్వడం, జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా ప్రకటించడం తదితరా అంశాలను గమనించుకొని 'ప్రజా ప్రభుత్వం-పాటకు పట్టం పేరుతో మిర్యాలగూడలో జిల్లా స్థాయిలో తెలంగాణ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు నకిరేకంటి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించవలసిందిగా ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు,కలకొండ శ్రీను అబ్రహం,రేముడాల శ్రీనివాస్, అంకెపాక కోటేష్, కందుకూరి సుదర్శన్,కె. సైదులు,వేణు, మధు సందీప్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెటీరియల్స్ అందజేత



**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గుండెపురి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రేవూరి రమణారెడ్డి సహకారంతో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్ మరియు ఎగ్జామ్ మెటీరియల్, డిక్షనరీ గ్రామర్ బుక్స్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి చదువు నేర్పిన గురువులకు, తల్లితండ్రులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సావానీ సోమేశ్, సెక్రటరీ దేవులపల్లి గణేష్ ,ట్రెజరర్ డాక్టర్ రమేష్, మరియు , గిరి గౌడ్ ,లక్ష్మణ్ బుక్క శ్రీనివాస్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- 32వ వార్డు కౌన్సిలర్ జహీర్



**నవ తెలంగాణ-సూర్యాపేట**

ప్రజా ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు. గురువారం స్థానిక 32వ వార్డులో జరిగిన వార్డు సభలో ఆయన మాట్లాడారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు, ఇంటి స్థలం కోసం, రైతు భరోసా వంటి పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుణగంటి వంశీ, మండారి డేవిడ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ ఉమారాణి, ఆదినారాయణ, సతీష్, ఆర్ పి పంతంగి లక్ష్మమ్మ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి భవిష్యత్‌కి 10వ తరగతి ఫలితాలే పునాది

- జ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రయోజకులు కావాలి
- పాఠశాలలో అసౌకర్యాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశాలు
- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**నవతెలంగాణ-చివ్వెంల**

విద్యార్థి భవిష్యత్‌కి 10వ తరగతి ఫలితాలే పునాది అని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం చందుపట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలల్లోని స్టాఫ్ రూమును పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను సందర్శించారు. పదవ తరగతి గదిలో జరుగుతున్న తెలుగు క్లాస్‌ని సందర్శించి విద్యార్థులతో కొత్త బాట అనే 4 వ పాఠాన్ని దివ్యశ్రీ, నవీన్ చేత చదివించారు. అనంతరం విద్యార్థులు రాసిన నోట్ పుస్తకాలను వారి చేతి రాతను పరిశీలించి పరీక్షలలో హ్యాండ్ రైటింగ్ మంచిగా రాసేలా చూసుకోవాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఇంకా 30 రోజులు మాత్రమే ఉన్నందున బాగా కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకి మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు.



**అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై ఆగ్రహం**

పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జరగకపోవటంపై గుత్తేదారుపాఠశాల చైర్మన్ జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు బి శ్రీనివాస్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారి రాంబాబుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులలో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు ఫోన్ చేసి సంబందిత హెడ్ మాస్టర్, ఏఈ రాంబాబు లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. మెనూ రిజిస్టర్ తేలేక ఉపాధ్యాయుల ఇబ్బందులు తదుపరి స్టోర్ రూమ్‌ని, మెను రిజిస్టర్, హాజరు పట్టికను పరిశీలించారు. రిజిస్టర్ ఇవ్వమని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగితే రిజిస్టర్ తేలేక నా ఇబ్బందులు పడ్డారు. చివరికి ఒక పేపర్ పై తేవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పిల్లలతో కలిసి భోజనం..**

పిల్లల కొరకు తయారుచేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తు విద్యార్థులతో ముచ్చటించారు. సోమ, బుధ, శుక్రవారం లలో గుడ్లు పెడుతున్నారా అని అలాగే మెను ప్రకారం రోజువారీ కూరలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం సాదించాలని అందుకొరకు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్ట్‌లో వెనుకబడి ఉంటే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి వెడల్పులో భాగంగా మోడల్ అంగన్వాడీ భవనం పోయిందని నూతన భవన నిర్మాణానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. జడ్పీ పాఠశాలలో వంట గది అపరిశుభ్రంగా ఉందని, కొత్తగా గది నిర్మాణానికి నిధులు కావాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ప్రధానో ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జెడ్పీ పాఠశాలలో వంట గది అపరిశుభ్రంగా ఉందని, కొత్తగా గది నిర్మాణానికి నిధులు కావాలని గ్రామస్తులు కోరారు.

## చైన్‌సిస్టం మార్కెటింగ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

- సీఐ శ్రీనునాయక్

**నవతెలంగాణ-తుంగతుర్తి**

ఆన్లైన్, గొలుసు కట్టు, మల్టీలెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లి మోసపోవద్దని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను నాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల, ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్లు స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

## మల్లు స్వరాజ్యం జ్యోతి సభను విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

**నవతెలంగాణ-తుంగతుర్తి**



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం యొక్క జ్యోతిని తీసుకుపోయే సందర్భంగా కొత్తగూడెంలో నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు విజ్ఞప్తి చేశారు. గురువారం కొత్తగూడెం గ్రామంలో పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభల సందర్భంగా కొత్తగూడెం గ్రామంలో నుండి మల్లు స్వరాజ్యం జ్యోతిని నేడు తీసుకపోయే సందర్భంగా కొత్తగూడెంలో ఉదయం 10 గంటలకు సభ ఉన్నందున గ్రామ ప్రజలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మలు స్వరాజ్యం ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ఆమె చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ మహాసభలకు హాజరయ్యే జాతీయ రాష్ట్ర నాయకులకు జ్యోతిని అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, మండల కమిటీ సభ్యులు మేడే ప్రభాకర్, శాఖ సభ్యులు పాపయ్య, లచ్చయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి

**నవతెలంగాణ-మునగాల**

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి అన్నారు. గురువారం మండంలోని నర్సింహుల గూడెం అధికారులు ప్రజాపాలన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలుఅంశాలు అధికారుల దృష్టికి తెచ్చారు. ఏండ్ల తరబడి పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. వారందరికీ రేషన్ కార్డులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. భూమి లేని వ్యవ సాయ కార్మికులకు 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, నాయకులు సోంపంగు నరసయ్య, గ్రామశాఖ కార్యదర్శి నందిపాటి శేఖర్, మారం వెంకట్ రెడ్డి, సీతారాములు, బొంత స్వరూప, గురవయ్య పాల్గొన్నారు.

## ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి



**నవతెలంగాణ-సూర్యాపేట**

రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి రోడ్లపై జాగ్రత్తగా ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి.సురేష్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రోడ్లపై వచ్చి పోయే వాహనాలను విద్యార్థులు గమనించి రోడ్డు దాటాలని కోరారు. కారులో వెళ్లేవారు సీటు బెల్టు ధరించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని పేర్కొన్నారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఏ ఆదిత్య పాల్గొన్నారు.

## పెరిగిన పెద్దగట్టు లింగన్న ఆదాయం

**నవతెలంగాణ-చివ్వెంల**

తెలంగాణలో రెండో అతిపెద్ద జాతర దురాజ్ పల్లి లింగమంతుల స్వామి టెండర్ల ప్రక్రియలో ఈ సారి వేలంలో భారీగా ఆదాయం సమకూరింది. దేవాదాయ ధర్మ శాఖ ఆధ్వర్యంలో పెద్దగట్టు వద్ద జరిగిన బహిరంగ వేలంలో కొబ్బరికాయలకు దురాజ్ పల్లికి చెందిన మద్దెబోయిన శ్రీనివాస్ రూ.26,66,666 లక్షలకు దక్కించుకున్నారు. బహిరంగ వేలంలో రూ. 24 లక్షలకు పాట పాడారు. సిల్డ్ కవర్ టెండర్ లో అధిక ధర కోడ్ చేశారు. గతంలో రూ.8 లక్షలకే వ్యాపారులు రింగ్ అయ్యి దక్కించుకున్నారు. లడ్డు పులిహోర ధరావత్ మణి రూ.12 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు. తలనీలాల సేకరణకు రూ.10 లక్షల 25 వేలకు సూర్యాపేటకు చెందిన తన్నీరు లింగయ్య దక్కించుకున్నారు. పచ్చి కొబ్బరి చిప్పలు రూ.3 లక్షల 25 వేలకు అలిశెట్టి రాజు దక్కించుకున్నారు. నాయి బ్రాహ్మణ హక్కుదారుల వేలం వాయిదా పడింది. ఆ తేదిని త్వరలో ప్రకటిస్తామని పెద్దగట్టు ఆలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, ఈఓ కుశలయ్య వెల్లడించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ఎస్సై మహేశ్వర్ ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సుమతి, ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య !

**నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)**

చర్చిలో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పసునూటి యాదయ్య(67)కు గత కొంతకాలంగా ఆరోగ్యం సరిగా ఉండడం లేదు. దీంతో అప్పుడప్పుడు చర్చికి వెళ్లి ప్రార్థనలు చేసేవాడు. కాగా గురువారం మధ్యాహ్నం సమయంలో చర్చికి వెళ్లిన యాదయ్య ఎవరూ లేని సమయంలో చర్చిలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్ది సమయం తర్వాత గమనించిన కొందరు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం యాదయ్య మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## టీవీఎస్‌ని ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి



**నవతెలంగాణ-చిలుకూరు**

పెట్రోల్ ట్యాంకర్ టీవీఎస్‌ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బేతవోలు క్రాస్ రోడ్ వద్ద గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని హుజూర్నగర్ కోదాడ 67వ జాతీయ రహదారి పైన బేతవోలు క్రాస్ రోడ్ వద్ద కోదాడ నుండి టీవీఎస్ బండిపై వస్తున్న ఎస్కే కాసిం సాహెబ్(65) తన స్వగ్రామమైన జెర్రిపోతుల గూడెం వెళ్లుటకు బేతవోలు రోడ్డుకి క్రాస్ అవుతుండగా హుజూర్నగర్ నుండి వస్తున్న పెట్రోల్ ట్యాంకు ఢీకొట్టడంతో కాసిం సాహెబ్ అక్కడికక్కడే మృతి చెందినాడు. ట్యాంకర్ కింద ఇరుక్కుపోవడంతో మృతదేహాన్ని క్రేన్ సహాయంతో బయటకు తీశారు. కాసిం సాహెబ్‌కు భార్య మైబు ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరాచారి మృతి

**నవతెలంగాణ-నూతనకల్**

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్రోజు వీరాచారి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డిలు మృతదేహంపై పార్టీ జెండా కప్పి పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించాడు. మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, మండల నాయకులు మెంచు చక్రయ్య,దరిపెల్లి వీరన్న, గుణగంటి వెంకన్న ఇరుగు కిరణ్, బంటు బద్రి ఉన్నారు.

## సంక్షేమ పథకాలపై కళాబృందంచే అవగాహన

**నవతెలంగాణ-తుంగతుర్తి**

ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచే ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ మేరకు మండల పరిధిలోని కాశితండ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల పైనా అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కంట్లమయ్య, పంచాయతీ కార్యదర్శి శ్వేత, సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్,కాటి నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, డప్పు శంకర్, పాక ఉపేందర్,మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, స్రవంతి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

## నేడు దర్గా ఉర్సుకు రానున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**నవతెలంగాణ-పాలకీడు**

మండలంలోని పవిత్ర జానపాడు దర్గా ఉర్సు ఉత్సవాల్లో, ప్రధాన ఘట్టం నేడు జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి హాజరు కానున్నారు. ప్రభుత్వం తరఫున వక్ఫ్ బోర్డ్ అధికారుల ఆధ్వర్యంలో పవిత్ర గ్రంధాన్ని దర్గాకి సమర్పిస్తారు. ఈరోజు భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉండడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు గుసూల్ కార్యక్రమాన్ని దర్గా ముజావర్ నిర్వహించారు. సైదులు బాబా సమాధులపై నూతన దట్టిలను ఎక్కించి పూలతో అలంకరించారు. మొదటిరోజు భక్తులకు దర్శనం కలిగించారు. దర్గాకు ఇరువైపులా నేరేడుచర్ల, మఠంపల్లి వైపు నుండి వచ్చే భక్తులకు, దామరచర్ల మీదుగా వచ్చే భక్తులకు విడివిడిగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ భక్తులు సహకరించాలని స్థానిక ఎస్సై లక్ష్మీ నరసయ్య సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 4 అంగన్వాడి కేంద్రాలను జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింగారావు గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపర్వైజర్లు కందుకూరి మంగమ్మ, ఏం డి ఖైరునిసా బేగం అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 6 కేజీల సన్నబియ్యం పంపిణీ

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- కావాలనే బీఆర్ఎస్ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేండ్లు విధ్వంసం: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**నవతెలంగాణ-కోదాడ టౌన్**

రాష్ట్రంలో త్వరలోనే 6 కేజీల సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తామని, చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ గా షేక్ బషీర్, నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారన్నారు. జనవరి 26న ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కీలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామన్నారు. సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి రూ.5 లక్షలు అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ లబ్దిదారులకు ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు అందజేస్తామన్నారు.

బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారన్నారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.... మాజీ ఎమ్మెల్యే వేనపల్లి చందర్ రావు పిసిసి డెల్ గేట్ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ పారసీతయ ఎర్నేని బాబు మున్సిపల్ చైర్మన్ ప్రమీల వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కే. ఎల్. ఎన్ ప్రసాద్ గౌడ్ కోదాడ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి పాలూరి సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పథకాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- కాంగ్రెస్ సేవా దళ్ నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు



**నవతెలంగాణ-నూతనకల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు పాల్వాయి నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు . ఏడాది కాలంలోనే ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. గత పాలనా కాలంలో గడిచిన 10 ఏండ్లలో కుటుంబ నియంత పాలనా కొనసాగిందని విమర్శించారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పుట్టిన బిడ్డకి 10 ఏండ్లు వచ్చినప్పటికీ రేషన్ కార్డులో పేరు నమోదు చేసుకునే అవకాశం కలగలేదని, ఐదు సంవత్సరాలుగా నూతన పెన్షన్ ఇవ్వలేదని, రైతుబంధు కూడా నూతనంగా దరఖాస్తు అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. గత పాలకుల కాలంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు, నిధులు మళ్లీ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ఇళ్లకే చేరాయని విమర్శించారు. ఇలాంటి రాజకీయ పక్షపాత వైఖరి కలిగిన ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలను మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గ శాసనసభ సభ్యులు మందుల సామిల్ ఏడాది కాలంలో రూ.1203 కోట్లతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాణాల సుదర్శన్ రెడ్డి సురకంటి చంద్రారెడ్డి, అనంతల వెంకన్న బాణాల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగమల్లు, రవి కుసు వెంకన్న, వెంకటనర్సు, సురేష్, నాగార్జున మల్లయ్య పాల్గొన్నారు.

# రేపటి నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు










- పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు

**నవ తెలంగాణ-సూర్యాపేట**

ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం పట్టణంలో రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహాసభలకు పోలీట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బివి రాఘవులు, విజయ రాఘవన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, కొప్పుల రజిత, మద్దెల జ్యోతి, వీరబోయిన రవి, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు కప్పల సత్యం, టేకుల సుధాకర్, మాధగోని మల్లయ్య, గంగపురి శశిరేఖ, బచ్చల కూర రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**మద్దిరాల:** నిర్వహించనున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పోలుమల్ల గ్రామంలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్మిక పోరాటాలకు కేంద్రమైన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రజా ప్రదర్శన, పిఎస్ఆర్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బి.విరాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి పోలోజు సైదులు, మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్, పాతూరి మల్లారెడ్డి, పాల్వాయి కవిత, చిధిరాల నారాయణ, కన్నె వీరన్న గంధసిరి ఎల్లయ్య, దూదిగామ మల్సూరు, నరసయ్య, రాంబాబు పాల్గొన్నారు.

**నూతనకల్:** సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సభకు విరాళాలను సేకరించి మాట్లాడారు. నేడు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అమర జ్యోతి తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం నుండి ప్రారంభమై 28న జరిగే రాష్ట్ర మహాసభ వద్ద కు చేరుతుందని తెలిపారు. ప్రజా పోరాటాలను బలోపేతం చేసే ఉద్దేశంతోనే మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి బొజ్జ శ్రీనివాస్, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు పోలపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

**చిలుకూరు:** సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. గురువారం మండల కేంద్రంలోని రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వారు చేస్తున్న అవినీతి విషయాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, సీపీఐ(ఎం) బేతవోల్ కార్యదర్శి పిల్లి వీరమల్లు, నాగాటే నాగయ్య, త్వరగా నాగేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ప్రభుత్వవిప్



**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**

క్రీడల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదాద్రివాకర్స్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్‌జిమ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్‌జిమ్ కార్యక్రమానికి మున్సిపల్ నుండి పది లక్షల రూపాయలు కేటాయించమన్నారు. తన నిధుల నుండి రూ.10 లక్షలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల లోపు ఓపెన్‌జిమ్ నిర్మాణం జరగాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి వాకర్స్ సభ్యులు వంద మందితో పాటు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ మేడబోయిన కాటం రాజు, కౌన్సిలర్ సీస కృష్ణ విజయలక్ష్మి యాదాద్రి వాకర్స్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు కసావు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్‌షరీఫ్, కోశాధికారి ఎక్కల దేవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కనుకుంట్ల నర్సిరెడ్డికి జోహార్లర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

**నవతెలంగాణ-రామన్నపేట**



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన డీవైఎఫ్ఐ కార్యకర్త కనుకుంట్ల నర్సిరెడ్డి చిత్రపటానికి సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, నాయకులు అంబటి సురేందర్‌రెడ్డి, ఏళ్ల బుచ్చిరెడ్డి, ఎల్లకన్నారెడ్డి, పీట్ల రాంరెడ్డి, ఏళ్ల యాదిరెడ్డి, మార్త భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**

నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. ఈనెల 25,26,27వ తేదీల్లో సంగారెడ్డిలో జరుగనున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం జరుపుతున్న గ్రామసభలో అర్హులైన భూమిలేని నిరుపేదలకు ఇండ్లు, స్థలాలు, రైతు భరోసా వంటి పథకాలు వర్తింపజేయాలన్నారు. ప్రజలు జాబితాలో పేరు రాలేదని ఆవేదనకు గురవుతున్నారన్నారు. మళ్ళీ దరఖాస్తులు పెట్టుకోమని చెబుతున్నారు కానీ గతంలో దరఖాస్తులు పెట్టిన మళ్లీ ఇప్పుడు పెడుతున్నాము కానీ వస్తదో రాదో అనే ఆవేదన చెందుతున్నారన్నారు. అర్హులైన పేదలందర్ని గ్రామసభల ద్వారా ఎంపిక చేసి పేదలు ఆవేదన చెందకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సీనియర్ నాయకులు సురకంటి శ్రీనివాస్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కద్దాల బిక్షం, అల్లందేవిచెరువు గ్రామకార్యదర్శి గంగదేవిభిక్షం, బద్దం మల్లారెడ్డి, బొడ్డుపల్లి లాలయ్య, పాలకుర్ల మారయ్య తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమపథకాలు అందజేస్తాం

- కలెక్టర్ హనుమంతరావు

**నవతెలంగాణ-వలిగొండ రూరల్**



రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమపథకాలు అర్హులైన పేద ప్రజలందరికి అందజేస్తామని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని నాతళ్లగూడెంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, భూమి లేని రాతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజాపాలనలో నమోదు చేయని వారు గ్రామసభలో అర్హులైన ప్రతి ఒక్కరూ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సంక్షేమపథకాలలో లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్నారు. పేర్లు రానివారు అధైర్యపడొద్దని, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలలో పేర్లు నమోదు చేయించుకోవాలని, వాటిని పునర్‌పరిశీలించి అర్హులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎంపీఓ కేదారీశ్వర్, ఆర్ఐలు మనోహర్, కర్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు ప్రదర్శనను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-ఆత్మకూరుఎం**

ఈ నెల 27న జిల్లాకేంద్రంలో నిర్వహించే లక్ష డబ్బులు వేల గొంతుల జిల్లా స్థాయి డబ్బు ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సందర్భంగా మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని, డప్పు ప్రదర్శన ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల కృష్ణస్వామి మాదిగ కోరారు. గురువారం మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్‌తో ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్షడప్పుల వెయ్యి గొంతుల మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శనకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ మందుల లింగస్వామి, మండల కన్వీనర్ పందుల భిక్షపతి, మండల నాయకులు జీడీ ఎలెందర్, గజ్జెల్లి శ్రీరాములు, మామిడి గోపాల్, గజ్జెల్లి పరమేష్, పందుల నర్సయ్య, మామిడి వినోద్ పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకుంటాం

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**




చేనేత వస్త్రాలకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భూదాన్‌పోచంపల్లి గురువారం మినిస్టర్ ఆఫ్ టెక్స్టైల్స్ అశోక్ కుమార్ జైస్వాల్ సందర్శించి చేనేత కార్మికుల తిథిగతులను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు చేనేత రంగాన్ని అభివృద్ధిపరచడానికి కావాల్సిన విషయాలపై తెలుసు కున్నారు. అనంతరం కార్మికుల ఇండ్లను సందర్శించి చేనేత మగ్గం రంగుల అద్దకం నూలు వడకడం డిజైనింగ్ వస్త్రాల తయారీ పరిశీలించి, ఇంటి యొక్క స్థితిగతులు తెలుసుకున్నారు. కార్మికులు తయారు చేస్తున్న చేనేత ఉత్పత్తులు వాటి మార్కెటింగ్ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సూరత్‌లో తయారవుతున్న వస్త్రాలు డూప్లికేట్ చేయడం ద్వారా చేనేత రివర్స్ కార్మికులకు అన్యాయం జరుగుతుందని నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. అందుకు ఆయన స్పందించి అటువంటి వాటిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లికి మెగా క్లస్టర్ ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 900 కోట్లతో కులఅభివృద్ధి సంఘం కార్యక్రమాలు

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**నవతెలంగాణ-భువనగిరి**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ. 900 కోట్లతో కుల అభివృద్ధి సంఘం కార్యక్రమాలు చేపట్టామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. భువనగిరిలో గురువారం క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రూ. 500 కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు రూ.300 కోట్లతో రోడ్లు, ఇతర సదుపాయాలకు నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో అభివృద్ధి చేయకుండా మోసం చేసి మోసం చేసి ఇప్పుడు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేస్తుంటే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి. మూసి ప్రక్షాళన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల రైతుల కళ అని. మూసీ ప్రక్షాళనకు అడ్డుపడితే ఎంతటి వారైనా ప్రజలను ఏకం చేసి అడ్డుకుంటామని హెచ్చరించారు. మూసీ ప్రక్షాళన కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలందరం కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. భువనగిరి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను మూడు నెలల్లోగా పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ జహంగీర్, వెంకటేశ్వర్లు, అవేస్ పాల్గొన్నారు.



## డిగ్రీ ఫలితాలలో శ్రీ నవభారత్ ప్రభంజనం

**నవతెలంగాణ-భువనగిరి**

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెగ్యులర్ ఐదవ, మూడవ, ఒకటవ సెమిస్టర్ ఫలితాలలో శ్రీ నవభారత్ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు ఇద్దరు పదికి పది మార్కులు సాధించే యూనివర్సిటీ స్థాయిలో టాప్ లో నిలిచి తమ సత్తా చాటాలని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన సమావేశానికి డైరెక్టర్ పులుగం నరసింహారెడ్డి హాజరై విద్యార్థులను జ్ఞాపికలతో అభినంది ంచారు. అఫ్రిన్ సుల్తానా(10/10), బీ జెడ్ సి 5 వసెమిస్టర్, మదాను అభిషేక్(10/10) ఎం ఎస్ డి ఎస్ మూడవ సెమిస్టర్, ఉగ్గి కావ్య(9.88),( బీకాం) ఎదునూరి ప్రవళిక(9.88) ఎం ఎస్ డి ఎస్ మూడవ సెమిస్టర్, నాజీయ (9.84) బిజెపి మూడవ సెమిస్టర్, జానకి వర్శశ్రీ (9.84) ఎం ఎస్ సి ఎస్ ఐదవ సెమిస్టర్, జిన్న ప్రశాంతి(9.84), నుగురు సోనియా(9.76), సబీన నిధా(9.76), 10)మలుగ శ్రీలత (9.72), తో పాటు పలువురు విద్యార్థులు ఉత్తమ శ్రేణి ఫలితాలు సాధించడం పట్ల అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అర్హులకు రేషన్ కార్డులివ్వకుండా అడ్డుకుంటున్న బీఆర్ఎస్

- పదేండ్లుగా రేషన్ కార్డు ఇవ్వలేని సిగ్గులేని నేతలు
- అన్నదాతలకు కాంగ్రెస్ మేలు చేస్తుంటే కపట రైతు దీక్షలు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**నవతెలంగాణ-భువనగిరి**



తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. గురువారం యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలో భువనగిరిలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కనుకుంట్ల రేఖ బాబురావు, ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహించిన సభలో పాల్గొని మాట్లాడారు. పదేండ్ల పాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేండ్ల విధ్వంసపాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పు కొచ్చారు అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేండ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్‌రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతుబంధు వేశారని ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డుబియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు మేలు చేసే విధంగా పనిచేస్తుందని తెలిపారు. తమ సంక్షేమపథకాలలో రైతులకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లిరవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ అవేస్ చిస్తి, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణకేంద్రాల్లో పేదలందరికీ రూ.10లక్షలతో ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పోచంపల్లిలోని ఆ పార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ పాతబస్తీ ఏరియా సీపీఐ(ఎం) శాఖ సమావేశం పోన్నమోని కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి పట్టణానికి అనేక ఏండ్లుగా ఉపాధి కోసం వివిధ ప్రాంతాల నుంచి, రాష్ట్రాల నుంచి అనేకమంది పేదలు, చేనేత కార్మికులు, నిరుపేదలు పొట్ట చేత పట్టుకొని వలస వచ్చి ఈ ప్రాంతంలోని నివసిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. పేదలకు నిలువ నీడ లేక, సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లల్లో ఉంటూ ఇండ్ల కిరాయిలు చెల్లించలేక, సరైన ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. 20 ఏండ్ల నుండి ఆనాటి వైయస్సార్ ప్రభుత్వం ప్రభుత్వ అవసరాల పేరుతో పట్టణాలలో ప్రభుత్వభూములను పేదలకు పంపిణీ చేయొద్దని జీవో తీసుకురావడం వల్ల ఇప్పటివరకు ఎవరికీ కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో అనేకమంది ఇండ్లు లేక బాధపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఇల్లు లేని పేదలనుగుర్తించి ఇండ్లస్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలివ్వాలని కోరారు. పట్టణకేంద్రాల్లో కూడా ఉపాధిపనులను ప్రారంభించాలని కోరారు. అనంతరం సీపీఐకి రాజీనామా చేసి బైర్ జంగయ్యగౌడ్, గునిగంటి నర్సింహాగౌడ్, పెరుమాళ్ల వీరన్నస్, కంసాని యాదగిరి, మాచర్ల కృష్ణానందం, పోతగల్లా అనసూయ సీపీఐ(ఎం) చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



ఈకార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాలమధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, సభ్యులు పుడుత శ్రీరాములు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

**నవతెలంగాణ-చౌటుప్పల్**



చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియారాజు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ డిమాండ్‌చేశారు. గురువారం పట్టణకేంద్రంలోని షాదీఖానాలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల 24వ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ ప్రారంభసూచకంగా ఆ సంఘం జెండాను మండల అధ్యక్షులు బర్రె రాజు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలకులు మారుతున్నా చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చండూరు బహిరంగసభలో చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని ఎన్నికల హామీగా మలుచుకొని ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఊసే ఎత్తడం లేదని తెలిపారు. హైద్రాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న చౌటుప్పల్ విద్యార్థులు హైద్రాబాదుకు చదువుకోవడానికి వెళ్తున్నారని, తక్షణమే పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌ల కోసం ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరి స్తుందన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న యుజీసీ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని, నూతన విద్యా విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించి విద్యార్థి ఉద్యమాలకు వేగుచుక్కగా, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నికరంగా పోరాడు తుందన్నారు. ఈ మహాసభలో చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తీర్మానించారు. ఈ మహాసభలో ఆ సంఘం మండలకార్యదర్శి పల్లె శివకుమార్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు గంగదేవి సైదులు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు తడక మోహన్, లక్ష్మీపతి, బోదాసు నరేశ్, తీగుళ్ల శ్రీనివాస్, ప్రకాశ్, మనోజ్, శ్రావణ్, వరుణ్, నాగేశ్, కిశోర్, మణికంఠ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ కిరాయి మినహాయింపు ఇవ్వాలని వినతి

**నవతెలంగాణ-భువనగిరి**

వ్యవసాయ మార్కెట్ కమిటీ గౌడాను కిరాయి నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో వారు మాట్లాడారు. ప్రభుత్వానికి కష్టం మిల్లింగ్, ధాన్యం నిలువ మిల్లింగ్ చేయుటకు రైస్‌మిల్లర్లు అందరూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కస్టమ్ మిల్లింగ్ దాన్యం నిల్వ చేయుటకు మావద్ద తగిన స్థలం లేకపోవడంతో తాము ప్రభుత్వం వారి అనుమతితో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములను కిరాయకు తీసుకొని అట్టి గోదాముల్లో దాన్యం నిల్వ చేసుకుంటున్నామని తెలిపారు. కస్టమ్ మిల్లింగ్ ధాన్యం అధికంగా రావడం వలన ధాన్యం మిల్లింగ్ చేసి బియ్యం ఎగుమతి చేయడంలో కొంతజాప్యం కారణంగా ధాన్యం గోదాముల్లో ఎక్కువ కాలం నిల్వ చేయాల్సి వస్తుందన్నారు. తద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు కిరాయి నిమిత్తం నోటీసులు జారీ చేయుచున్నారన్నారు. తాము అట్టి గోదాములను కేవలం కస్టమ్ మిల్లింగ్ ధాన్యం మాత్రమే నిల్వ చేయుటకు మాత్రమే వినియోగిస్తున్నామని, ఇతర విషయాలకు వినియోగించడం లేదని తెలిపారు. గతములో కస్టమ్ మిల్లింగ్ ధాన్యం నిల్వ చేయుటకు 2019-20 వరకు గోదాముల యొక్క కిరాయలు మినహాయింపు ఇచ్చారని తెలిపారు. తములో మాదిరిగా మాకు 2021 నుండి ఇప్పటి వరకు కస్టమ్ మిల్లింగ్ ధాన్యం నిల్వ చేసినందుకుగాను వ్యవసాయ మార్కెట్ కమిటీగోడౌన్ల కిరాయిలు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం, గౌరవ అధ్యక్షులు పసుపునూరినాగభూషణం, ఉపాధ్యక్షులు జిల్లా వెంకటరమణ, నూనె వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

పోచంపల్లి పట్టణ గ్రామీణ ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తడక వెంకటేశం అధ్యక్షులు గుణగంటి రమేష్ అన్నారు. గురువారం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 500 మందికి బీపీ, షుగర్ పరీక్షలు, గుండె పరీక్ష 2డి ఎకో టెస్ట్ ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిటా అగర్వాల్, స్త్రీవైద్య నిపుణులు డాక్టర్ మధులాల్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్‌రెడ్డి, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్, చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ క్రాంతి, జనరల్ ఫిజీషియన్ జనరల్ మెడిసిన్ డబ్బికారు మహేష్‌కుమార్, వేముల పాండు, రామనర్సింహ, వంగూరి రాజు, వంగూరి పాండు, చెరుకనందు, మునిగంటి వెంకటేశం, నవీన్, వంగూరు శేఖర్, కీర్తి, సంజీవ, నేతాజీ యువజనసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో తనిఖీ

**నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్**

భువనగిరి మండలంలోని అనంతారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను పాపులేషన్ రీసెర్చ్ కమిటీ అధికారులు కార్తీక్, దేవరాజ్, ఆయుష్మాన్ ఆరోగ్య ప్రోగ్రామ్ ఆఫీసర్ డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ శిల్పని మన ఆరోగ్యం మందిర్‌ను తనిఖీ చేశారు. అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా నాన్ కమ్యూనికేబుల్ డీసిస్ అయినా బీపీ, షుగర్ పేషెంట్లకు సకాలంలో మందులు ఇవ్వాలన్నారు. సెంటర్‌లో 14 రకాల రక్త పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యామిని శృతి, డాక్టర్ మురళీమోహన్, విజయ, రేణుక, వసుధ, సురేష్‌కుమార్, రమాదేవి, ఆశా కార్యకర్తలు శోభ, లింగలక్ష్మి, కల్పన, విజయ, అరుణ పాల్గొన్నారు.

## గ్రామసభల తీరు పరిశీలన

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

చౌటుప్పల్ మండలంలో నిర్వహిస్తున్న గ్రామసభల తీరును మండల ప్రత్యేకఅధికారి రవీందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామసభలు నిర్వహించాలని ఆయా పంచాయతీ ప్రత్యేక అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తు ఫారాలు ప్రతి ఒక్క గ్రామ సభలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి ఎంపీడీవో సందీప్‌కుమార్, తహసీల్దార్ హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎల్లగిరి ప్రైమరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని మండల ప్రత్యేకఅధికారి రవీందర్ పరిశీలించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి అంజిరెడ్డి ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం

- 26 నుండి పథకాలు ప్రారంభం
- కలెక్టర్ హనుమంతరావు

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**

పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుందని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. జాబితాలో పేరు లేకుంటే రంది పడాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుదారుల జాబితా చదివి వినిపిస్తున్నామని తెలిపారు. ఇది ఫైనల్ కాదన్నారు. తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, ఆత్మీయభరోసా పథకాల అమలులో ప్రభుత్వం పారదర్శకత పాటిస్తు ందన్నారు. పైరవీలు లేకుండా అర్హులందరికీ అందజే స్తామన్నారు. ఈనెల 26 నుంచి పథకాలు ప్రారంభమ వుతాయన్నారు. కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో పేదలు ఏండ్ల తరబడిగా ఎదురు చూస్తున్నా రన్నారు. పేదల దరఖాస్తులు అన్ని సమగ్రంగా పరిశీలించి వారికి న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్థలం ఉండి ఇండ్లు లేనివారి తోపాటు ఒంటరి మహిళలు, వికలాంగులు, ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య కార్మికులు, ట్రాన్స్‌జెండర్‌లకు మొదటి దఫాలో ఇండ్లు వస్తాయన్నారు. రైతుభరోసా కింద నారాయణపురం గ్రామంలో పెట్రోల్ బంకులు, కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీలు, ఇండ్ల స్థలాలు లేఅవుట్లు 51 ఎకరాలు తగ్గించినట్లు చెప్పారు. అంతకుముందు అధికారులు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లజాబితాను చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని లబ్దిదారులు, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ నాయకులు అధికారులను నిలదీశారు. రాజకీయ నాయకుల మాదిరి అధికారులు ప్రజలను మోసం చేయకండి సారు అంటూ ఓ బీఆర్ఎస్ నాయకుడు ఎంపీడీవో కాళ్లు పట్టుకున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి జయశ్రీ, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఏపీవో ప్రశాంతి, ఏపీఎం యాదయ్య, ఏవో వర్షిని, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షునిగా భూపాల్

**నవతెలంగాణ-బొమ్మలరామారం**



బొమ్మలరామారం మండలం నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎడిజర్ల భూపాల్‌ని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు జూపల్లి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఈటబోయిన బాలకృష్ణ, కోశాధికారి వడ్లకొండ అనిల్, సభ్యులు ఉప్పల జనార్దన్ రెడ్డి, గుదే బీరు మల్లయ్య, బేతాళ శ్రీనివాస్, కర్నాకర్‌గౌడ్, శ్రీహరి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో పోలీసు బందోబస్తు అవసరమా?

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలలో పోలీసు బందోబస్తు అవసరమా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ప్రశ్నించారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ మండలకమిటీ సమావేశం బ్రహ్మచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే కంటే ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు ఒకటి రెండు అమలు చేస్తూ మిగతా ఏ ఒక్క సంక్షేమపథకం అమలు చేయడం లేదన్నారు. గత ప్రజాపాలనలో ప్రజలు దరఖాస్తులు పెట్టుకున్న నేటికీ ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు ఇవ్వలేదన్నారు. మళ్లీ గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ సభలు పెడుతుండడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం, సల్లూర్ కుమార్, ముక్యర్ల పున్నమ్మ వెంకటేశం పాల్గొన్నారు.



## మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్‌గా సిరిగిరెడ్డి మల్లారెడ్డి ప్రమాణస్వీకారం

- వైస్‌చైర్మెన్‌కు సన్మానం

**నవతెలంగాణ-రామన్నపేట**

మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు పెద్దగొని వెంకటేశం, కర్నాటి లింగస్వామి, దండిగల సత్తయ్య, టవుటం శంకరయ్య గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, మేడి రవిచంద్ర, మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ, పున్న రమేష్, జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రేహాన్, ఎండి అక్రమ్, పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరుద్దీన్, నల్ల వెంకట్‌రెడ్డి, మదూరి జ్యోతి, గుత్త నరసింహారెడ్డి, తాట పాముల శేఖర్ గౌడ్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, బొక్క పురుషోత్తంరెడ్డి, గంప రామచంద్రారెడ్డి, అప్పం రామేశ్వరం, గోదాసు శ్రీమన్నారాయణ, బొడ్డు సురేందర్‌రావు, గోగు సత్తయ్య, అయ్యాడపు నర్సిరెడ్డి, గోగు హరిప్రసాద్, పల్లపు రాములు, దొమ్మాటి లింగారెడ్డి, గురజాల అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



## బాలుర గురుకుల హాస్టల్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని గిరిజన బాలుర గురుకుల హాస్టల్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యతను, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి గృహ పరిసరాల్లో పారిశుధ్యం, మరుగుదొడ్లు,వంటశాలను పరిశీలించారు. భోజనాన్ని రుచి చూశారు. హాస్టల్ నిర్వహణపై విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న కాస్మెటిక్స్ ఛార్జీలు, యూనిఫాం, దుప్పట్లు, ట్రంక్ పెట్టె తదితర వస్తువులు ఇచ్చారా? లేదా? అని ఆరా తీశారు. విద్యార్థులు హాస్టల్లో ఎలాంటి సమస్య ఉన్నా మండల స్థాయి అధికారులతో పాటు తన దృష్టికి తేవాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదవాలని సూచించారు.



## అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ను కలిసిన న్యాయవాది అనిల్ కుమార్

నవతెలంగాణ-పెద్దవూర

హైదరాబాద్ హైకోర్టులో తన ఛాంబర్‌లో గురువారం అడిషనల్ అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత్ రెడ్డిని ఏకే పౌండేషన్ ఛైర్మెన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రాంతవాసి న్యాయస్థానంలో గొప్ప పదవిని చేపట్టడం గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేసి అంబేద్కర్ పుస్తకాన్ని బహూకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రజినీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అనిల్‌కుమార్ కొన్నేండ్లుగా సాగర్ నియోజకవర్గంలో వివిధ సామాజిక సేవలను ముఖ్యంగా యువత కోసం, పేద వర్గాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు. భవిష్యత్తులో న్యాయవాది వృత్తిలో గొప్పస్థానానికి చేరుకోవాలని అభిలాషించారు.

# ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజా గొంతుకై నిలబడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంస్కృతిక, నాటక శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై నిత్యం భారాలు మోపుతూ గ్రామీణ పేదలను ఓటు సరుకుగా మార్చుకుంటూ ఎన్నికల అనంతరం మోసం చేస్తున్నాయని విమర్శించారు.పోరాడనంత సేపు, ప్రశ్నించనంత సేపు ప్రజలు బానిసలుగానే ఉంటారని, ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ వారి స్వలాభాల కోసం



ప్రభుత్వాలు నడపడం, పనులు చేయడం చేస్తున్నారన్నారు.ప్రజల పక్షాన అనునిత్యం నిలిచి పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ దక్కాలని రాజకీయాలకతీతంగా ఎంపిక చేయాలన్నారు.అలా కాకుండా పక్షపాతంగా వ్యవహరిస్తే ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో 'గొర్రెలు తిరగబడతాయి' అని సామాజిక నాటకాన్ని ప్రదర్శించారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పావురాల మచ్చగిరి అధ్యక్షతన నిర్వహించిన ఈ బహిరంగసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వరు గోవర్దన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, నాయకులు కందుల హనుమతు, పీఏసీఎస్ డైరెక్టర్ కల్లూరి సైదమ్మ, మాజీ శాఖ కార్యదర్శి జనపాల లక్ష్మణ్, కంబాలపల్లి మధు, బైకానినర్సింహా, దండిగ నర్సింహా, జనపాల రమేష్, గట్టు ఉపేందర్, కళ్లెం మునేష్, కల్లూరినర్సింహా, బైకాని స్వామి, బైకాని నర్మద, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో భువనగిరి మున్సిపాలిటీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ, అర్బన్ కాలనీ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షలను ప్రారంభించి మాట్లాడారు.ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన అర్బన్‌కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పరిపాలించిన బీఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు అర్బన్ కాలనీలో సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్న కనీసం ప్రజాప్రతినిధులు కానీ అధికారులు గానీ అర్బన్ కాలనీ అభివృద్ధి విషయంలో నోరు తెరిచే పరిస్థితి లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రజా సమస్యలు పరిష్కారం మాట పక్కకు పెడితే నూతన సమస్యలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ప్రజాపాలనను ప్రజలు స్వీకరించే పరిస్థితి లేదని తెలిపారు. అర్బన్ కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్,డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా అండర్‌పాస్ రోడ్డును నిర్మించాలని, ఒకటవ వార్డులో ఫేస్ టూలో





వాటర్‌ట్యాంక్,వాటర్ పైపులైన్ ఇంటింటికి నల్లా సౌకర్యం కల్పించాలన్నారు.శ్మశానవాటికను ఏర్పాటు చేయాలని, అర్బన్‌కాలనీ నుండి పోచమ్మ టెంపుల్ మీదుగా ముత్తిరెడ్డిగూడెం వెళ్లే మార్గంలో బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా కమిటీసభ్యులు దయ్యాలనర్సింహ, భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, వనంరాజు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, ఈర్ల రాహుల్, దీక్షలలో ఎస్‌కె.రియాజ్, ఎండి సాజిద్, ఎండి సోహెల్, ఎండి నిహాల్, హరీష్‌కుమార్, జావేద్, ఫయాజ్, దీక్షలలో కూర్చున్నారు.రోటరీ క్లబ్ జిల్లా డైరెక్టర్ ఎండి హమీద్ పాషా, నిరంజన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-వలిగొండ

రైతుల అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.గురువారం మండలకేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన స్థానిక వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఆయనకు స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ఆయనకు కోలాట బృందం మహిళలు,బోనాలు,లంబాడ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు మెయిన్ రోడ్డు నుండి ఫంక్షన్ హాలు వరకు భారీ ర్యాలీతో వెళ్లి ఫంక్షన్‌హాలులో నిర్వహించిన సమావేశంలో నూతన పాలకండలి సభ్యులుచైర్మెన్ భీమా భూక్యానాయక్,వైస్‌చైర్మెన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సభ్యులు గుండు దానయ్య, జక్క దామోదర్ రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మఉక్కుర్తి చెంద్రయ్య, బోయిని యాదయ్యగజ్జెనపెల్లి నరేందర్‌రెడ్డి, దిండిగల్ల సత్తయ్య, కర్నాటి లింగస్వామి, పెద్దగోని వెంకటేశం, తౌటం నరహరి, నాగేల్లి కృష్ణమూర్తి, చిట్టెడి వెంకట్రాం రెడ్డి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించి నారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులను విస్మరించారని,సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సంవత్సర కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిదంగా రూ.2 లక్షల రుణమాఫీకి రూ.31 లక్షల కోట్లలో రూ. రెండు లక్షల కోట్ల నిధులు విడుదల చేసి సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణ మాఫీ చేశారన్నారు. ఈ ప్రాంత సాగు నీటి కాలువలకు రూ. 500 కోట్ల నిధులు మంజూరు చేశారని,రైతుబంధు కింద రూ.7625 కోట్ల నిధులు రైతులకు అందజేశారని, రైతులకు సబ్సీడీ కింద వ్యవసాయ పరికరాలు అందజేయాలని రూ.1000 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు.ఈ ప్రాంత రైతులకు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి మార్కెట్లలో గోదాముల నిర్మాణానికి ఈ రోజే రూ.2 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వ కొనుగులు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి 3 రోజులలో రైతుల కాతాలలో డబ్బులు జమచేశామన్నారు.సన్నధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధరతో పాటు 500 బోనస్ కూడా అందజేశామన్నారు.ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, రైతులకు సాగు నీటి ఎద్దడి తీర్చడానికి ఈ ప్రాంత సాగు నీటి కాల్వలు బునాదిగాని కాల్వ కు రూ.269 కోట్లు, పిలాయిపల్లి కాల్వకు రూ.95 కోట్లు, ధర్మారెడ్డి పల్లె కాల్వకు రూ.165 కోట్ల నిధులు మంజూరు చేయించామని కాల్వ అభివృద్ధి చేస్తామని,కాల్వలు అభివృచేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీరందిస్తామన్నారు.అభివృద్ధికి నోచుకోని ఈ





ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి సహకారంతో బీటీ రోడ్లు మంజూరు చేయించానన్నారు. సంగెం వద్ద శిథిలావస్థలో ఉన్న మూసి వంతెనను నూతన వంతెన మంజూరు చేశారని,మూసీ ప్రక్షాళనకు శ్రీ వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మూసి వద్ద గల భీమలింగానికి వలయా నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేశారని, భువనగిరి చిట్యాల రోడ్డును 4 లైన్ల రోడ్డుగా నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ ఆవేశ్ చిస్తీ,టీపీసీసీ కార్యదర్శి కాసుభా శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీలు బడుగు సత్యనారాయణ, చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్,గుజ్జుం లక్ష్మారెడ్డి,గూడూరు శివశాంత్‌రెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, కందాల రామకృష్ణారెడ్డి, గరిసే రవి, బతిని సహదేవ, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-మర్రిగూడ

అర్హులకు రేషన్ కార్డులు అందలేదని అధికారులు మరలా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, లబ్దిదారులను గుర్తించి రేషన్ కార్డు అందజేయాలని కోరుతూ గురువారం మండలంలోని కొట్టాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి హేమలతకు సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కలెట్ల లింగయ్య,సహాయ కార్యదర్శి గంట వెంకటేష్,బుర్ర నరసింహ,బుర్ర సత్తయ్య,ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) విజ్ఞప్తి... స్పందించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి గ్రామంలో ఇంటి స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం



ఆదేశానుసారం తహసీల్దార్ ఎస్‌కె జమీరుద్దీన్ ఆధ్వర్యంలో పరిశీలించారు. వివరాలలో కెళ్తే..1999లో 120 మంది పేద ప్రజల ఇంటి నిర్మాణం కోసం 229 సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆ స్థలంలో మౌలిక వసతులు లేనందున పేదలెవరు అక్కడ ఇంటి నిర్మాణాన్ని చేసుకోలేదు.గత ప్రభుత్వం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది.ఈ విషయాన్ని గ్రామంలో జరిగిన గ్రామసభలో సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీరేశంకు ఆ స్థలంలో మౌలిక వసతులు కల్పించి అక్కడ ఇంటి నిర్మాణాలు జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీరేశం తహసీల్దార్ ఎస్‌కే జమీరుద్దీన్‌ను ఆ స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించారు.తహసీల్దార్ సీపీఐ(ఎం) నాయకులతో కలిసి వెళ్లి అక్కడి స్థలాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్, శాఖా కార్యదర్శి గజ్జి రామచంద్రయ్య, గుండ్లపల్లి శేఖర్, పరమప్ప తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు అందించకుంటే మరోసారి పోటీ చేయను

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించకుంటే మరోసారి పోటీ చేయనని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొనగా అర్హుల జాబితా ప్రకటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ



ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరసా, రేషన్‌కార్డు పథకాల అర్హుల జాబితాలో తమ పేర్లు రాలేదని గ్రామ సభలో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. అనర్హుల పేర్లు జాబితాలో ప్రకటించారని ఎమ్మెల్యేపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితా అంతా తప్పుల తడకగా ఉందని గ్రామస్థులు నిరసన వ్యక్తం చేయడంతో గ్రామసభ రసాభసాగా మారింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పేర్లు మాత్రమే జాబితాలో ఉన్నాయని ఆందోళన చెప్పడంతో కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఎమ్మెల్యే కలుగచేసుకోని ఎవరూ ఆధైర్యపడవద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందీస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని, పేర్లు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుంటే తాను మరోసారి పోటీ చేయనని చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రాజు, ఏవో సైదానాయక్, రూరల్ ఎస్ఐ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెదిరె విజేందర్

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెదిరె విజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని కొంపెల్లి గ్రామంలో నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందించాలనే గొప్ప లక్ష్యంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి లబ్దిదారులకు అందించేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు . అర్హులైన ప్రతి ఒక్కరూ నేడు కొంపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించే గ్రామసభలో పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## కన్న కొడుకై కంటి ఆపరేషన్లు చేయించిన ఎమ్మెల్యే

- 1058 మందికి కంటి వైద్య పరీక్షలు ... 347 మందికి కంటి ఆపరేషన్లు ..

నవతెలంగాణ-మునుగోడు త

కంటి సమస్యతో బాధపడుతున్న వారికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కన్న కొడుకై కంటికి రెప్పల కాపాడుకునేందుకు కృషి చేస్తున్నారు. మునుగోడు నియోజక వర్గంలోని ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి చూపు సమస్యను పరిష్కరించాలనే గొప్ప లక్ష్యంతో తమ తల్లి సుశీలమ్మ ఫౌండేషన్



ఆధ్వర్యంలో ఈనెల 19న మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంప్ కార్యాల యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శంకర కంటి ఆసుపత్రి, ఫినిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో 1058 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 347 మందికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించారు.దీంతో ఎమ్మెల్యేకు నియోజవర్గంలోని ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాగర్‌లో ప్రారంభమైన పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్‌లో గురువారం జిల్లా స్థాయి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా పోటీలు ప్రారంభమైనాయి. క్రీడా పోటీల ప్రాంగణమైన నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్థానిక నాట్కో ఫార్మా కంపెనీ ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, రంజిత్ కుమార్‌లతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి ఈ క్రీడా పోటీలలో పాల్గొనటానికి 20 ప్రభుత్వ కళాశాల నుండి క్రీడాకారులు రావాల్సి ఉండగా గురువారం నాడు ఏడు పాలిటెక్నిక్ కళాశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు క్రీడలలో పోటీలలో పాల్గొనటానికి వచ్చారన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాల నుండి విద్యార్థులు కబడ్డీ , వాలీబాల్, టెన్నిస్ ,బ్యాడ్మింటన్ , కోకో క్రీడా పోటీలలో పాల్గొంటున్నారని రెండు రోజులు పాటు ఈ క్రీడా పోటీలు కొనసాగుతాయి తెలిపారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**నవతెలంగాణ-మునగాల**



మండలంలోని ఈదుల వాగు తండాలో గురువారం రూ.2 లక్షల ఈజీఎస్ నిధులతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి నిధులు మంజూరు చేయంచారని తెలిపారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో ఈదుల వాగుతండ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు. వెంకట్రామా పురం గ్రామ శాఖ అధ్యక్షుడు కీత రమేష్, నేలమరి గ్రామ శాఖ అధ్య క్షుడు సతీష్ రెడ్డి, ఉపేందర్ హుస్సేన్, భాస్కర్, సుందర్, ముని జాన్ నాగమ్మ పాల్గొన్నారు.

## వికలాంగులకు చెక్కులు అందజేత



**నవతెలంగాణ-తిరుమలగిరి**

మండలంలోని కాంగ్రెస్ కార్యాలయం నందు గురువారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన జటాంగిలింగమల్లు (తాళ్ల సింగారం), నల్లరాణి (పోలుమల్ల), తాండూరు రాణి (కొమ్మాల), మట్టుపల్లి ఆవిలమల్లు (అన్నారం), కూరం రేనమ్మ (నాగారం), శివకోటి ఆంజనేయులు (తిరుమలగిరి), చింతపల్లి భగవంతయ్య (గుండెపురి) గ్రామాలకు చెందిన దివ్యాంగులకు ఎమ్మెల్యే మందుల సామేలు చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రి సారథ్యంలోనే సబ్బండ వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు, సహకారాలు అందుతాయని అన్నారు. ఈ ఆర్థిక పునరావాస పథకాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి, చేతివృత్తులు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. వారితోపాటు నాయకులు సుంకరి జనార్ధన్, ఎల్సోజు నరేష్, ధరావత్ జుమ్మిలాల్, పాలెపు చంద్రశేఖర్, పత్తేపురం సుధాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కందుకూరి మంగ, ఎండి ఖైరునిసా బేగం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మౌలికవసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- **రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

**నవతెలంగాణ-భువనగిరి**

ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు వ్యవసాయ భూములకు నీరు, రహదారులు, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం భువనగిరి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. మంత్రి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగానికి కావాల్సిన నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు మేలు చేసే విధంగా మార్కెట్‌యార్డుల అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులతో అన్ని రకాల పంటలు పండించే విధంగా కమిటీ చైర్మెన్లు కష్టపడి పని చేయాలన్నారు. రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకునేందుకు రైతుభరోసా ఇస్తామన్నారు. మార్కెట్ కమిటీ యార్డ్ లకు గోడౌన్లు, కాంప్లెక్స్, భవనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలు ధాన్యం కొనుగోలు సెంటర్లు లో అమ్మిన మూడు రోజుల్లోనే రైతులు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు.రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ కూడా చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలకవర్గ సభ్యులకు దక్కిందన్నారు. బాధ్యతగా పనిచేసి మార్కెట్ కమిటీ అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా గణనీయంగా ముందున్నారు. రైతు బాగుంటేనే, గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్‌గా ఇవ్వడం జరిగిందన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్న పాలకమండలి పదవులు బాధ్యతతో నిర్వహించి అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.నాలుగు మండలాల్లో 15 రోజులలో అత్యధికంగా వడ్లు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. చెరువులు కూడా నింపామన్నారు.రైతులకు రుణమాఫీ చేశామని చెప్పారు.లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ సంవత్సర పరిపాలన మాకు, మా నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు సంతృప్తినిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి,రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,గ్రంథాలయ చైర్మెన్ అవేజ్ చిస్తీ, టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మెన్ కునుకుంట్ల రేఖ బాబురావు, వైస్‌చైర్మెన్ రాజేష్ పైలెట్, పాలకవర్గ సభ్యులు తాడూరి నర్సింహ, రంగాకృష్ణ, చిన్నం శ్రీనివాస్, పిట్టల రజిత, రేణిగుంట లాలయ్య, యాదవ్, దేశెట్టి చంద్రశేఖర్, మద్ది అంజిరెడ్డి, కే.శ్యామ్, కుక్క దానయ్య, బానోత్ దేవిసింగ్, ధరావత్ శ్రీను పొద్దుటూరి ప్రశాంత్ పాల్గొన్నారు.

## గ్రామసభల్లో దరఖాస్తులకు అవకాశం

- **సంక్షేమ పథకాల అర్హుల జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవచ్చు**
- **కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**



**నవ తెలంగాణ-చివ్వెంల**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితాలో పేరు లేని వారు ఆయా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ప్రజలను కోరారు. గురువారం జిల్లాలోని చివ్వెంల మండలంలోని చందుపట్ల గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామసభల వద్ద స్పెషల్ దరఖాస్తులు అందజేస్తున్నారని దానిలో ఓపికగా వివరాలు పూర్తిచేసి మాకు అందజేయాలని వెల్లడించారు. ఇప్పుడు గ్రామ సభలో చదివిన పేర్లు గతంలో దరఖాస్తులు పెట్టుకున్న వారి పేర్లని ,ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు దీనిలో పేరు రాని వాళ్ళు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. ప్రజలు అధైర్య పడకుండా దరఖాస్తులు అందజేయాలని కోరారు. ప్రజలకు పథకాలపై ఎలాంటి అపోహలున్న తక్షణమే అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఇక్కడకు రాలేకపోయిన వారు ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలనుకునేవారు మండలాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలలో కూడా వాటి దరఖాస్తులు అందజేయవచ్చని వెల్లడించారు. గ్రామస్తులు తమ గ్రామంలో ఇండ్లకు 850 దరఖాస్తులు వస్తే కేవలం 320 మంది పేర్లు మాత్రమే చదివారని మిగతా పేర్లు ఎందుకు తిశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేర్లలో ఇంటి పేరు, భార్య, భర్త పేర్లు లేకుండా ఉన్నాయని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, తహసిల్దార్ కృష్ణయ్య, ఏఈఓ ప్రియాంక, పంచాయతీ సెక్రటరీ మల్లయ్య, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఫైరవీల పాలన కాదు..
## మాది ప్రజాపాలన

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**

కాంగ్రెస్ పార్టీ ది ఫైరవీల పాలన కాదని అందిరికి ప్రభుత్వ పథకాలు అందించే ప్రజా పాలన అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.యాదగిరిగుట్ట పట్టణంలోని 7వ వార్డు,,8వ వార్డు లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్, వార్డు కౌన్సిలర్లు,ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్ని నిరంతరంగా జరుగుతాయన్నారు.జనవరి 26న కొంత మందికి ,మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలను అమలు చేయబోతున్నాం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, కమిషనర్ అజయ్‌కుమార్, కౌన్సిలర్లు గౌళికర్ అరుణ, సీస కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో నిరసనలు.. నిలదీతలు

- **మూడవరోజు సాగిన గ్రామసభలు**
- **నల్లగొండ జిల్లాలో28,572 లబ్ధిదారుల దరఖాస్తులు**

**నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామసభలు కీలకంగా మారాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గురువారం మూడవరోజు జిల్లాలో ప్రజా పాలన గ్రామసభలు కొనసాగాయి.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేయడానికి నిర్వహిస్తున్న గ్రామసభల్లో లబ్దిదారులు తమ పేర్లు లేవంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులను నిలదీయడం నిరసన తెలుపడం కొనసాగింది.

**మా పేర్లు లేవు.. నిరసనలు.. నిలదీతలు**

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని కుదభక్షపల్లి, కొండూరు, అజలాపురం, కొట్టాల గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో లబ్దిదారుల జాబితాలో అర్హుల పేర్లు లేవని మళ్లీ రీ-సర్వే చేయాలని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు.మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొనగా అర్హుల జాబితాలో తమ పేర్లు రాలేదని గ్రామసభలో ఎమ్మెల్యేను, అధికారులను గ్రామస్తులు నిలదీశారు.యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలకేంద్రంలో పాటు వెంకిర్యాల, కొండమడుగు,పల్లెగూడం, మహదేవపూర్ గ్రామాలలో గ్రామసభలను సంబంధిత అధికారులు నిర్వహించగా "అయా గ్రామాల్లో ప్రజలు అందోళన చేపట్టారు. అధికారులను నిలదీశారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులను ఎంపిక చేశారని నిలదీశారు ప్రతి సంక్షేమ పథకంలోనూ లబ్దిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదని ఆరోపించారు. మండలకేంద్రంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీధర్లపై అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తిరగబడి పథకాలపై నిలదీశారు. దీంతో గ్రామసభ నిర్వహణ జరిగేటట్టుగా కనపడకపోవడంతో అధికారులు పోలీసుల సహకారం. తో గ్రామసభ సజావుగా జరిగే విధంగా గొడవలుసద్దుమణిగించారు.రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో జరిగిన గ్రామ సభలో సమర్పించిన నివేదికలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని అధికారులను నిలదీశారు. అర్హులను ఎంపిక చేసి జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు

**నల్లగొండ జిల్లాలో28,572 లబ్ధిదారుల దరఖాస్తులు ..**

నల్లగొండ జిల్లాలో ప్రజా పాలన గ్రామసభలలో ఆయా పథకాల కింద గ్రామసభలో తమ పేర్లు రాలేదనిలబ్దిదారులు కొత్తగా 28,572 లబ్దిదారుల దరఖాస్తులు చేసుకున్నారు. (1) రైతు భరోసా- కోసం 288 ,(2) రేషన్ కార్డులు కోసం- 15284 ,(3) ఇందిరమ్మ ఇండ్లు కోసం- 13000 మంది దరఖాస్తుల చేసుకున్నారు.

**సూర్యాపేట జిల్లాలో..**

సూర్యాపేట జిల్లాలో బుధవారం గ్రామ, వార్డ్ సభలు నిర్వహించగ మొత్తం 475 గ్రామ పంచాయితీలు ఉండగా 116 గ్రామ సభలు, 05 మున్సిపాలిటీ పరిదిలోని 141 వార్డులలో 37 వార్డ్ సభలను అధికారులు నిర్వహించారు. గ్రామ సభలలో 965 మంది రైతు భరోసా కొరకు, 6546 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 5024 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 7164 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన వార్డ్ సభలలో 13 మంది మంది రైతు భరోసా కొరకు, 02గురు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 1206మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 1634మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 978 మంది రైతు భరోసా కొరకు, 6548 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 6530 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 7164 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.

## ప్రజలతో భాగస్వామ్యమై పని చేస్తున్నాం

- **గ్రామసభను పరిశీలించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్**



**నవతెలంగాణ-చివ్వెంల**

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభ కార్యక్రమాలలో భాగస్వామ్యమై పోలీసు బందోబస్తు కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభ కార్యక్రమాలకు పోలీసు బందోబస్తు కల్పనలో భాగంగా చివ్వెంల మండల పరిధిలోని మున్యానాయక్ తండలో గ్రామసభ నిర్వహణను, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం గురించి గ్రామసభ నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభలో పాల్గొన్న ప్రజలతో మాట్లాడారు. ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. లబ్దిదారులుగా ఎంపిక కానివారు ఆందోళన చెందకుండా గ్రామసభ అధికారులకు మరల ధరకాస్తు చేసుకోవాలి, ఏవైనా సమస్యలు ఉంటే అక్కడ ఉన్న అధికారులకు తెలపాలని, అవసరమైన పిర్యాదులు ఇవ్వాలని అన్నారు. గ్రామసభలు ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉపయోగపడతాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ పథకాలు ఇప్పస్తాము అని చెపితే అలాంటి వారి మయమాటలు నమ్మి డబ్బులు ఇవ్వవద్దు అని కోరారు. అపరిచితులు ఎవరైనా ప్రభుత్వ పథకాలు అంటూ ఫోన్ చేసినా మొబైల్ కు వచ్చే బ్లూ లింక్స్, మెసేజ్ లను అనుసరించవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని కోరారు. ఇలాంటి వాటి సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ నిర్వహణ అధికారులు, సూర్యాపేట డీఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేశ్వర్ ఉన్నారు.

## అర్హులందరికీ పథకాలు అమలు

- **ఆర్డీఓ వేణుమాధవరావు**

**నవతెలంగాణ-అర్వపల్లి**



అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామని ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. మండలంలోని వేల్పుచర్ల, కాసర్లపహాడ్, కోడూరు, కొమ్మాల గ్రామాల్లో గురువారం మూడో రోజు గ్రామసభలు నిర్వహించారు. వేల్పుచర్ల గ్రామంలో, ఆర్డీఓ, వేణుమాధవ్ రావు జిల్లా అధికారులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాల మంజూరుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులను గ్రామసభలో చదివి వినిపించగా, గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతలు ఉండి, జాబితాలో పేరు లేనివారు గ్రామసభల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి, తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి,ఎంపీఓ గోపి,ఏఓ గణేష్, ఆర్ఐ వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

**కలెక్టర్ హనుమంతరావు**

**నవతెలంగాణ-చౌటుప్పల్**



ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. డాక్టర్స్, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని, ఎంతమంది గైర్హాజరయ్యారని ఆరాతీశారు. విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీచేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు.హాస్పిటల్‌లో ఉన్న ల్యాబ్‌ను పరిశీలించారు.ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతిరోజూ ఎంత మంది పేషెంట్లు ఆసుపత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిస్టును మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. లేబర్‌రూమ్‌ను పరిశీలించారు.ప్రయివేట్ ఆస్పత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరాతీశారు. ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆసుపత్రిలో ఉన్న వార్డులను కలెక్టర్ పరిశీలించారు.హాస్పిటల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు.రోగులకు ఇబ్బందులు కలుగకుండా మెరుగైన సేవలు అందించాలని, ఆస్పత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. నేచురోపతి విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారునూతనంగా నిర్మిస్తున్న హాస్పిటల్ భవన నిర్మాణపనులను పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, డాక్టర్ అలివేలు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) సత్తా చూపాలి

**నవతెలంగాణ-రామన్నపేట**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు తమ సత్తా చూపాలని, అధిక గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు గెలిచే విధంగా కార్యకర్తలు పని చేయాలని సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని దుర్గయ్య మినీ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ మండల స్థాయి ఎన్నికల సన్నాహక వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే సీపీఐ(ఎం) శ్రేణుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రతీ కార్యకర్త నిత్యం ప్రజల్లో ఉండాలని గ్రామాల్లో ప్రజాప్రతినిలుగా ఉంటేనే ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజల బాధల్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ఆమనగంటి నాగేష్, గొరిగే సోములు, బోడిగే రజిత, కొమ్ము అంజమ్మ, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, నోముల రమేష్, గుండాల ప్రసాద్, శానగొండ వెంకటేశ్వర్లు, మెట్టు శ్రవణ్ కుమార్, గోగు లింగస్వామి పాల్గొన్నారు.

## రైతులు సకాలంలో రుణాలు చెల్లిస్తే తక్కువ వడ్డీలు

**నవతెలంగాణ-చిలుకూరు**

రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీలు పడతాయని నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డిఆర్ కే మైకేల్ బోస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సహకార సంఘాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయిదా మీరి నటువంటి లోన్స్ వివరాలను క్షుణంగా పరిశీలించి సంఘంలో అప్పు తీసుకున్న రైతుల గురించి మాట్లాడుతూ లోన్స్ తీసుకున్న లబ్ధిదారులు ఇన్ టైం లో చెల్లించినట్లయితే ఎటువంటి అపరాధ రుసుములు ఎక్కువగా పడకుండా ఉంటాయని తెలిపారు అనంతరం సంఘం యొక్క రికార్డులను తనిఖీ నిర్వహించారు సహకార సంఘం చైర్మన్ అలస కాని జనార్ధన్ శాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో నల్లగొండ సేల్ ఆఫీసర్ ఎస్. కె జాన్ పాషా బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ సహకార సంఘం సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణ సహకార సంఘం డైరెక్టర్ కస్తూరి సైదులు సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి ఎమ్మెల్యే శంకుస్థాపన

**నవతెలంగాణ-దేవరకొండటౌన్**

దేవరకొండ పట్టణంలో రూ.30 కోట్ల నిధులతో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీల కోసం గురువారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపల్ అభివృద్ధి కోసం సభ్యులందరూ సహకరించాలని కోరారు. పట్టణంలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్యాలి, మాజీ ఎంపీపీ జానీ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, కౌన్సిలర్లు కొండ్ర శ్రీశైలం, మల్లేశ్వరి వెంకటేష్ గౌడ్, జయప్రకాష్ నా జయప్రకాష్ కమిషనర్ సుదర్శన్, జనసేన వెంకటేశ్వరరావు, సంజు ఏఈ రాజు పాల్గొన్నారు.

### 'ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం'

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

ప్రభుత్వ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు తెలిపారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంగన్వాడి విద్యార్థులకు ప్రభుత్వ అందించిన దుస్తులను మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, అంగన్వాడి సూపర్వైజర్ హేమతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విద్యార్థుల మెస్ చార్జీలు రెండింతలు పెంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊగ్గిడి అంజయ్యయాదవ్, బడేటి నాగరాజు, జంగిలి లింగయ్య యాదవ్, జెట్టి వెంకటయ్య , అంజయ్య ,సాదినేని అంజయ్య అంగన్వాడి టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ పాల్గొన్నారు.

## టీడీపీ పూర్వ వైభవమే లక్ష్యం

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

తెలగాణలో టీడీపీ పూర్వ వైభవమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారాలోకేష్ 42వ జన్మదినం సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు నసీరాద్దిన్ బాబా, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిల్లంచర్ల గోపికృష్ణ, మండల కన్వీనర్ చిలకల వెంకన్న టీఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, నాయకులు ఏచూరి అనంతరాములు, నూకపంగు కాశయ్య, మచ్చా సైదులు, చవల వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, గర్వాసు ప్రభాకర్, కస్తూరి సత్యనారాయణ, శ్రీకాంతాచారి, గంధం సత్యనారాయణ, ఇండ్ల గణేష్, రమేష్‌నాయక్, అనుముల సైదులు, పడిగపాటి రాంరెడ్డి, బొల్లెద్దు నవీన్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## అర్హుల జాబితాలపై సర్వత్రా విమర్శలు

**నవతెలంగాణ-మర్రిగూడ**

ప్రభుత్వ పథకాలకు అర్హుల జాబితాలపై గ్రామాల్లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం మండలంలోని కుదాబక్షపల్లి, కొండూరు, అజలాపురం, కొట్టాల గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితాలో అర్హుల పేర్లు లేవని మళ్లీ రీ సర్వే చేయాలని పలు గ్రామాలలోని ప్రజలు అధికారులకు తెలిపారు. ఇండ్లు ఉన్న వారికే మరల ఇండ్లు వచ్చాయని, ఆత్మీయ భరోసాలో అంతా ఆస్తిపరులే ఉన్నారని, రేషన్ కార్డుల జాబితా ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా లేదని జనం అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో మున్నయ్య, డిప్యూటీ తాసిల్దార్ తారక రామన్, ఏవో హేమలత, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేతాజీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

**నవతెలంగాణ-హాలియా**

స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి కార్యక్రమాన్ని అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్‌టియుటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన త్యాగధనుడు, ధైర్యశాలి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్ఐ యడవెల్లి సోమశంకర్, మల్లెల ధర్మారావు, కొండా సతీష్, దుండిగల పెద్ద నర్సింహా, ఎర్రయ్య యాదవ్, డి నర్సింహా, యడవెల్లి దేవిక, జానపాటి కొండల్ యాదవ్ పాల్గొన్నారు.

**చండూరు :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని 'పరాక్రమ దివస్' సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నేతాజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నేతాజీ వీరోచిత పోరాటపటిమ, పరాక్రమాన్ని గుర్తు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు బోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, సామ వెంకట్‌రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, తడకమళ్ళ శ్రీధర్, సోమ శంకర్, భూతరాజు స్వామి, చెనగాని శేఖర్, కారింగు విజయ్, వేముల పవన్, సోమ రాజు, సంగెపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు కట్టు చెరువులను నింపాలని వినతి

**నవతెలంగాణ-రాజపేట**

రాజపేట మండలానికి 15వ, ప్యాకేజీ ద్వారా కాలేశ్వరంజాలాలు రాజపేట మండలానికి అందించి గొలుసుకట్టు చెరువులను నింపాలని కొండేరు చెరువు గ్రామంలో రైతులు వినతిపత్రం అందజేశారు. గురువారం గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో రైతులు గ్రామస్తులు పాల్గొని లిఖితపూర్వకంగా టీమ్ లీడర్ పద్మజకు వినతిపత్రం అందజేశారు.

# విమానాశ్రయ స్థలపరిశీలన చేసిన కేంద్ర బృందం

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్ డ్యాం విజయపురి సౌత్‌లో గురువారం విమానాశ్రయ నిర్మాణం కోసం విమాన సర్వీసుల కేంద్ర బృందం సందర్శించి స్థల పరిశీలన చేశారు. దీని కోసం బుధవారం రాత్రి నాగార్జునసాగర్ లోని విజయ విహార్‌కు ఈ బృందం చేరుకుంది. వీరికి స్థానిక ప్రోటోకాల్ ఆర్ఐ దండా శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. గురువారం ఈ బృందం ఆంధ్ర ప్రాంతం విజయపురి సౌత్‌లోని పాత ఎయిర్ పోర్టును చుట్టుపక్కల ప్రదేశాలను విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందా లేదా అని స్థల పరిశీల చేశారు. సుమారు 1600 ఎకరాలలో నూతనంగా విమానాశ్రయాన్ని నిర్మించడానికి ఆంధ్ర ప్రాంతంలో పలు ప్రాంతాలను ఇప్పటికే పరిశీలించారు. ఆంధ్ర ప్రాంతం నాగార్జునసాగర్ పరిధిలోని 16 ఎకరాలలో విమానాశ్రయం నిర్మాణం అయితే తెలంగాణ ప్రాంతంలోని పర్యాటక కేంద్రాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఢిల్లీ నుండి వచ్చిన కేంద్ర బృందంలో ఏఎస్ఎన్ మూర్తి, ప్రవీంద్ర తివారి, అరుణ్ కుమార్, అమాన్ చిప్ప, సాజీజ్ అభిలాజ్, ఉస్మాన్‌లు ఉన్నారు. వీరితోపాటు గురజాల ఆర్‌డిఓ మురళీకృష్ణ, మాచర్ల తాసిల్దార్. కిరణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఇరిగేషన్ అగ్రికల్చర్ అధికారులు, నాగార్జునసాగర్ ప్రోటోకాల్ ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్

**నవతెలంగాన-చిట్యాల**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9,10,11,12వ వార్డులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్,కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ నాయకులు జడల చిన్న మల్లయ్య, మారగోని ఆంజనేయులు, ఎద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై ఎగబడ్డ 8వ వార్డు సభ్యులు

**నవతెలంగాణ-చండూరు**

స్థానిక మున్సిపల్ కేంద్రంలో గురువారం 8వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభ్యులో అర్హులను గుర్తించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారంటూ వార్డు సభ్యులు అధికారులపై ఎగబడ్డారు. దీంతో లబ్దిదారులకు, అధికారుల మధ్య కొంతసేపు తీవ్రంగా రభస జరిగింది. ప్రొటోకాల్ పాటించడం లేదంటూ అధికారులపై ఎగబడ్డారు. ప్రజాపాలన.. కాంగ్రెస్ పాలన అని నాయకులపై మండిపడ్డారు. సర్వే చేసిన గృహాలకు ఎంపిక చేసిన లబ్దిదారులకు పొంతనే లేదని, అలాంటపుడు సర్వే చేయడం ఎందుకు గ్రామసభలు పేరుతో పేదలను ఇబ్బంది పెట్టడం ఎందుకు అంటూ పలువురు అధికారులను నిలదీశారు. ఇంటి పేరు లేకుండా వ్యక్తులు పేరుతో లబ్దిదారుల జాబితా ఉండడంతో అభ్యంతరం తెలిపారు. అనంతరం పలువురు నుండి దరఖాస్తు లు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, దోటి వెంకటేష్‌యాదవ్, కమిషనర్ మున్వర్ ఆలీ, భూతరాజు దశరథ, గండూరి జనార్దన్, అధికారులు, వార్డు ఆఫీసర్ పాల్గొన్నారు.

## బడీడు పిల్లలతో పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**నవతెలంగాణ-మునుగోడు**

నాలుగు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు బడీడు పిల్లలతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఆర్పీలు జీడిమడ్ల సైదులు, చందపాక నాగరాజ్ అన్నారు. విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకుమండలంలో వివిధ గ్రామాల్లో బడి బయట ఉండే పిల్లల గుర్తింపు కోసం సీఆర్పీలు సర్వే చేసి బడికిరాని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్ చదువులకు దూరంగా ఉన్న వారిని సర్వేలో 14 మందిని గుర్తించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నభోజనం, రవాణాభత్యంపై అవగాహన కల్పించారు. ఈనెల 10 నుంచి మొదలైన సర్వే ఈనెల 25 వరకు కొనసాగుతుందని తెలిపారు. గ్రామాలలో18 ఏళ్ల లోపు విద్యార్థులు బడులకు వెళ్లకుంటే తమకు సమాచారం తెలియజేస్తే విద్యార్థులను బడుల్లో చేర్పిస్తామన్నారు.18 ఏండ్ల లోపు పిల్లలను పనులలో చేర్పించుకుంటే యజమానిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు పందుల నర్సింహ, ఐతగోని సతీష్, ఐఈఆర్పి ఇడెం ఇందిరా పాల్గొన్నారు.

## తప్పులతడకగాఅర్హుల జాబితా

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండలంలోని కందిగడ్డ తండాలో గ్రామ సభలో అధికారులు ప్రకటించిన అర్హుల జాబితా తప్పులు తడకగా ఉందని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం గుగులోతు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కోసం గ్రామసభలు జరపాలన్నారు.లేనిపక్షంలో ందోళన చేపడతామని హెచ్చరించారు. రేషన్ కార్డులు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వచ్చాయన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు ఆన్లైన్లో తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ లక్ష్మి, మండల కమిటీ సభ్యురాలు మాలోత్ మధు, తేజ సక్రి ,మాలోతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నకు ఘనస్వాగతం

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్‌కు వచ్చిన ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నకు గురువారం సాగర్‌లో స్వాగతం లభించింది. ఆంధ్ర రాష్ట్రంలో బుధవారం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని తిరిగి హైదరాబాద్ వెళుతూ నాగార్జునసాగర్ విజయ విహార్ అతిథి గృహానికిచేరుకున్నారు. సతి సమేతంగా చేరుకున్న ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నకు విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, ప్రోటోకాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దండా శ్రీనివాస్ రెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న తన పాటలతో అలరించారు. వీరితోపాటు నందికొండ మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ పట్టించుకోవద్దు నిరంజన్ ఉన్నారు.

### ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నవతెలంగాణ-నకిరేకల్**

ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చడమే ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని 15, 20వ వార్డులలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమోదించడం కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగు పథకాలలో పేర్లు లేని అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

### బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-దామరచర్ల**

మండల కేంద్రంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర డైరీ, క్యాలెండర్‌ను ఎంపీడీఓ శ్రీనివాస్ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ, క్యాలెండర్ అందరికీ ఉపయోగకరంగా వున్నదని చెప్పారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు లావూరి కృష్ణ, రామకృష్ణ, నవీన్, సతీష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన చిరకాలపు స్వప్నం

**నవతెలంగాణ-దేవరకొండటౌన్**

దేవరకొండ నియోజకవర్గంలోని డిండి లిఫ్ట్ కోసం రూ.1800 కోట్ల 62 లక్షల రూపాయలు పరిపాలన ఆమోదం పొందినట్లు ఎమ్మెల్యే చిరకాలం కోరిక నెరవేరినట్లు ఎమ్మెల్యే నేను బాలు నాయక్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేయని గండి లిఫ్ట్ కోసం పరిపాలన ఆమోదం వచ్చినట్లు వారు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని వారన్నారు. దేవరకొండ మునుగోడు నియోజకవర్గం ఈ లిఫ్టు నిర్మాణం రెండు లక్షల ఎకరాలు సాగు సాగవుతుందని వారు అన్నారు. లిఫ్ట్ వల్ల దేవరకొండ నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు పైగా సాగు అవుతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ జానీ యాదవ్ వెంకటేష్ గౌడ్ దేవేందర్ నాయక్ కుక్కల గోవర్ధన్ రెడ్డి పాపా నాయక్ వెంకటేశ్వర్లు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 6 పంచాయతీల్లో ప్రశాంతంగా గ్రామసభలు

**పెద్దవూర :** మండలంలో 26 గ్రామ పంచాయతీలలో గురు వారం తెప్పలమడుగు, చింతపల్లి, కుంకుడు చెట్టు తాండ, నీమా నాయక్ తాండ, పినవూర, పోతు నూరు పంచాయతీలలో గ్రామ సభలు ప్రశాంతంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పావని, ఎంపీడీఓ సుధీర్, ఆర్ డబ్ల్యూ ఏఈ దీక్షిత్, సూపరి ంటెంట్ హఫీజ్ ఖాన్, ఏఓ సందీప్ ఏఎంఆర్పీ ఏఈఈ మల్లయ్య,కార్యదర్శి కార్తీక్ రెడ్డీ,రవీందర్ రెడ్డీ,మాజీ సర్పంచులు చామలసువర్ణ భాస్కర్ రెడ్డీ, సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డీ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మున్నూరు కాపు సంఘం సొసైటీ సభ్యుడు తోట రాము ,తండ్రి తోట సిద్ధయ్య ఆరోగ్యంతో మరణించగా గురువారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణ సహాయంగా మృతుడి కుటుంబానికి సొసైటీ నుంచి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలుగల అంజయ్య, సభ్యులు ఎలగల స్వామి, పత్రి రాములు, పోరెడ్డి ప్రసాద్, తోట మలయ్య, పూల మహేందర్, బాలరాజ్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామపంచాయతీలో ప్రజాపాలన గ్రామసభ గురువారం నిర్వహించారు.4 ప్రజాపాలన సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్, మాజీ ఎంపీటీసీ ఎలకరాజు యాదగిరి ,చెరుకు రమేష్, చింతపల్లి నర్సింహారెడ్డి, నెత్తి శంకరయ్య, పగడాల భిక్షం, తిగుళ్ల భిక్షం, జంగయ్య, గడగోట్టి జంగయ్య, చీమకండ్ల శ్రీరాములు, శ్రీనివాస్ సుమన్, శ్రీను, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 27 తేదీన భువనగిరి జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు.గురువారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. మహా ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ హాజరుకానున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి 7న హైదారాబాద్‌లో జరిగే సభను విజయవంతం కొరకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కందుల శంకర్, మోత్కురి ఐలయ్య,తాటికాయల నరేందర్, మధు, సూర్యం,మహేందర్ , కరుణాకర్,రమేశ్, నవీన్, మల్లేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి

నవతెలంగాణ-రామన్నపేట

స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలల పెంటయ్య, సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, జీఎంపీఎస్, గీత కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా, ప్రజానాట్యమండలి నాయకులు, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, నాగటి ఉపేందర్, కల్లూరి నాగేష్, జంపాల అండాలు, గొరిగే సోములు, నీల ఐలయ్య, వేముల సైదులు, మెట్టు శ్రవణ్ కుమార్, శానకొండ రామచంద్రం, అవనగంటి స్వామి, తాళ్లపల్లి జితేందర్, మునికుంట్ల లెనిన్ పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట



పదవ తరగతి విద్యార్థులకు దివిస్ లాబోరేటరీస్ అందించిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కక్కిరేణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు సూచించారు.గురువారం పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు దివిస్ లాబరేటరీ వారు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్ బాబు, భద్రయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం ప్రక్రియ అని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు రోజుల ప్రజాపాలన గ్రామ సభను బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో నిర్వహించే ప్రజా పాలన గ్రామసభను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. ప్రజాప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పొప్పులను సరిచేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు. అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,డీఆర్డీఓ నాగిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జ్యోతికుమార్, మండలఅధ్యక్షులు రామిడి శ్రవణ్ ప్రసాద్‌రెడ్డి,రామిడిజంగారెడ్డి, బోగవెంకటేష్, శ్రీహరి, నాగేష్, భిక్షపతి, శ్రీశైలం ఉన్నారు.

## ఒంటి కాలిపై నిలబడి ఆరో రోజు కొనసాగించిన రైతుల నిరసన

నవతెలంగాణ-రాజపేట

కాళేశ్వరం నీరు 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి వచ్చేవరకు గొలుసుకట్టు చెరువులు నింపే వరకు మడమతిప్పే ప్రశ్నే లేదని రాజపేట మండల రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకల జశ్వంత్ తేల్చి చెప్పారు. గురువారం రాజపేట మండలంలో ఆరవ రోజు వివిధ గ్రామాల రైతులు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రాజపేట మండలంలోని 15 ప్యాకేజీ కాల్వ ద్వారా అన్ని చెరువులను నింపాలని రైతులను ఆదుకోవాలని, మాట నిలబెట్టుకోవాలని ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. పాముకుంట రైతులు గుంటి బీరప్ప గొడుగు బాలయ్య ముల్లగూడెం నుండి రైతు మహేందర్ రెడ్డి సింగారం నుండి బోనాల వెంకటయ్య కుర్రారం గ్రామస్తులు రేణిగుంట గ్రామస్తులు రైతులు దూది వెంకటాపురం నుండి రైతులు, గుంటి మధుసూదన్‌రెడ్డి, కాకర్ల ఉపేందర్, బెడిద వీరేశం, బొంగోని ఉప్పలయ్య పాల్గొని నిరసన తెలిపారు. వెంటనే మాట నిలబెట్టుకుని సాగునీరందిస్తే చెయ్యేత్తి మొక్కుతామని, లేకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# రసవత్తరంగా రాజుకున్న గ్రామ సభ

- బీఆర్ఎస్,కాంగ్రెస్ వర్గీయుల మధ్య తోపులాట
- చాడ గ్రామంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ చాడ గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూర్‌లో గ్రామ సభ రచ్చకెక్కింది మొదటగా వచ్చిన దరఖాస్తులను అధికారులు చదివి వినిపిస్తుండగా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం 15000 వేలు రైతు భరోసా ఇస్తోందని అనడంతో వాగ్వాదం నెలకొంది ఇచ్చేది రూ.12000 వేలు మాత్రమే మీరు రూ.15000 వేలు అంటున్నారని బిజెపి,బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు వెంటనే అధికారులు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఇస్తారని దాటవేశారు సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని ఇండ్లు భూములు ఉండి ఇండ్లు కట్టుకున్న వాళ్ళ భూమిని తొలగించామని చెబుతూ చదువుతుండగా 57 సర్వే నెంబర్ లో రాళ్ళు లేవని ఎలా రాశారని నిలదీశారు వెంటనే అధికారులు స్పందించి మళ్లీ వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు కొంత మంది గుంట రెండు గుంటలు తీసివేయకూడదు అని అధికారులకు విజ్ఞప్తి చేశారు కుల గణన ప్రకారంగా జాబితా తయారు చేశామని దరఖాస్తు చేసుకోని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు అని మీ సేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను స్వీకరించామని దరఖాస్తులు చేసుకున్న వారి లిస్ట్ చదువుతుండగా కాదూరి ఎలెందర్ ప్రశ్నించగా అతన్ని పోలీసులు సభ బయటికి గెంటి వేశారు అలేటి నాగరాజు మాట్లాడుతూ 57 మందికి రేషన్ కార్డులు వచ్చాయని ఇంటికెళ్ళి మరీ అధికారులు పేర్లు చెప్పారని అందులో ఒక్కొక్కరికి జే సీబీ కార్లు ఉన్న వాల్లే ఉన్నారని వాళ్లకు ఎలా ఇచ్చారని ప్రశ్నించగా ఎంపీడీఓ ఇందిర జోక్యం చేసుకుని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల జాబితా అన్ని కలిపి లిస్ట్ వచ్చిందని సమాధానం ఇచ్చారు మొత్తం 628 దరఖాస్తులు వచ్చాయని నియోజక వర్గానికి 35000 ఇళ్ళు పంపిణీ ప్రభుత్వం మొదటి విడతగా చేస్తుందని దాంట్లో ఈ మండలానికి వచ్చే లిస్ట్ జాబితా ఎంత మందో అర్థం చేసుకోవాలని అధికారులు తెలపగానే కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు ఒకరినొకరు దోషించుకుంటూ తోపులాటలు జరిగాయి సీఐ కొండల్ రెడ్డి ఎస్సై ఉపేందర్ కలుగ జేసుకొని ఆందోళన విరమింపజేసే సమయంలో బి ఆర్ ఎస్ నాయకులు ఎగ్గిడి కృష్ణ పోలీసులను హెచ్చరిస్తూ తమ నాయకుడు అధికార్లను అడుగుతుంటే అరెస్ట్ చేయడమేంటని ? బైఠాయించారు పోలీసుల జులుం నశించాలి అని నినాదాలు చేశారు పోలీసులు సమస్యను సద్దుమనిగించారు ఈ కార్యక్రమంలో ఎంపి ఓ చంద్ర శేఖర్, తహసీల్దార్ శాంతి లాల్, రెవెన్యూ అధికారులు వివిధ పార్టీల నాయకులు సిపిఐ ఎం మరియు సిపిఐ , బిజెపి ,కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

**చాడ గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

చాడ ప్రజా పాలనలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియ అని 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు గత పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు తీసేసి 40 వేల మందికి రేషన్ కార్డులు ఇచ్చారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం ఇస్తున్నారన్నారు ఉపాధి హామీ 20 రోజులు కూలీ చేసిన నిరుపేద కుటుంబానికి 12000 వేలు ఇస్తున్నామని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామనారు సాగుకు యోగ్యం కాని గుట్టలు కొండలు రైతు భరోసా రాదని మొదటి దశలో సొంత స్థలం కల్గిన వారికి ఐదు లక్షలు ఇళ్ళ కట్టిస్తామని తెలిపారు ఇంకా ఎవరైనా ప్రజా పాలనలో కొత్త దరఖాస్తులు పెట్టుకోవాలని అదేవిధంగా 2 లక్షల రుణమాఫీ 22000 కోట్లతో చేశామన్నారు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చాడ చెరువులను నింపామని అదేవిధంగా పిట్టల గూడెం గ్రామ ప్రజల ఇళ్లకు మీటర్లను పెట్టాలిసిందిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి నీ ప్రభుత్వ విప్ కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణా రెడ్డి, డి ఆర్ డి ఓ నాగి రెడ్డి, ఎంపిడిఓ ఇందిర, మండల వ్యవసాయ అధికారి అనురాధ ఏ పి ఓ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చి మట్ల మదార్ గౌడ్ , డైరెక్టర్ ఇళ్ళందుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్, మాజీ జెడ్పీటిసి కొంతం మోహన్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేతాజీ జయంతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలో నేతాజీ ఆర్మీ (క్రికెట్ జట్టు) ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్ పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలేవేసి నివాళు లర్పించారు.నేతాజీ స్పూర్తి ఎప్పటికీ మరవబోము అంటూ ఫ్రాంచైజర్ అంతటి లోకేశ్‌గౌడ్ జట్టు సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ ఆర్మీ జట్టు ఫ్రాంచైజర్ అంతటి లోకేశ్‌గౌడ్, కానుగు శివకుమార్,శంకర్,పాశం శ్రీకాంత్,ఉయ్యాల ఉదయ్,వీరమల్ల సాయి, నారి మనిదీప్, కొండపల్లి శివ,పర్మనబోయిన నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరుఎం:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు యువత నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడే నగేష్, యాస కవిత ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్,లోడి శంకర్, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్‌గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, దొంతరబోయిన భాస్కర్, సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ, బూడిదశేఖర్, ఆరే శ్రీకాంత్, చిత్తర్ల అనిల్, బత్తిని ప్రదీప్, యాస మహేందర్‌రెడ్డి, మాద మచ్చగిరి, గడ్డం సతీష్, నాతి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట:** మండలకేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షులు బండ మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ బోస్ జయంతి నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు రాపోలు స్వామి, గోపగోని ధర్మరాజు, సత్తయ్య బబ్బే రమేష్, శానకొండ మల్లికార్జున చారి, బెల్లి లింగస్వామి యాదవ్, బెజ్జంకి శివకుమార్ చారి, దావునూరి అజయ్, రేపాక లింగస్వామి యాదవ్, సంతోష్, బొడ్డుపల్లి సైదులు, వీరమల్ల గణేష్, మేడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నబాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, అనిత, అధ్యాపకులు డాక్టర్ నీలిమ, డాక్టర్ కృష్ణ కొండిన్య, డాక్టర్ సునీత, డాక్టర్ రాచమల్ల శ్రీనివాస్, డాక్టర్ రవీందర్ రావు, శ్రీనివాసులు, నరేష్, ఆంజనేయులు, యాదగిరి పాల్గొన్నారు.

**రాజపేట :** మండలకేంద్రమైన రాజాపేటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు దిడ్డి నరసింహులు పూలమాలలు వేసి త్యాగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ సరస్వతి కాలేజీ కరస్పాండెంట్ సోమసాని సురేందర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ టౌన్ బిజెపి అధ్యక్షుడు సాధన బోయిన శంకర్ బిఆర్ఎస్ యువజన నాయకుడు గజ్జల రాజు బిళ్లకుదురు సోమయ్య బిజెపి నాయకులు.కుమ్మరి లక్ష్మణ్ జిన్న సిద్ధులు దిడ్డి సత్యనారాయణ. అనిల్ సతీష్ నాగరాజు కరుణాకర్ రెడ్డి మేకల రవి స్థానిక. పెరక సంఘం నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి:** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెన్స్ దశరథగౌడ్, ప్రిన్సిపాల్ సకినాల వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోష్, రాధా, శైలజ, రాజేశ్వరి ,శిరీష, లావణ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని అతిధి గృహంలో ఉద్యమకారుల సంఘం రాజపేట మండల అధ్యక్షులు మారోజు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పెంట సత్యనారా యణల ఆధ్వర్యంలో గురువారం సన్మానం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు.ప్రతిక్షణం సమాజసేవలో ముందుండే జర్నలిస్టుల సేవలు మరువలేవని కొనియాడారు.

# పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదు

**నవతెలంగాణ-డిండి**

రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన పేదవారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరుగదని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో, స్థానిక యోలకుర్తి జైపాల్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్యఅథితిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేందుకు ఈ ప్రజాపాలన గ్రామ సభలు ఏర్పాటు చేశామన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి సంవత్సరం 3500 ఇండ్లు మంజూరుచేస్తామని, మిగిలిన 4 సంవత్సరాలలో 17 వేల ఇండ్లు అర్హులైన నిరుపేదలకు ఇస్తామన్నారు. ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. డిండి ఎత్తిపోతలలో భాగంలో ఏదుల నుండి డిండి నీరు తీసుకవచ్చేందుకు 18 కోట్ల 62 లక్షలతో జీఓనెం. 11 ద్వారా పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఆయన అన్నారు. రుణమాఫీలో 2 లక్షలలోపు అప్పు ఉన్న 6736 మందికి 60 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయటం జరిగిందన్నారు. 2 లక్షలపైన ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి 3.5 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అనంతరం 20 లక్షల యంజిఎన్‌ఆర్‌జిఇఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి, యంపిడిఓ వెంకన్న, గ్రామకార్యదర్శి జంగయ్య, నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ యంఎ. సిరాజ్‌ఖాన్, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, లక్ష్మీతిరుపతినాయక్, పిఎసిఎస్ తవక్లాపురం చైర్మన్ తూం నాగార్జునరెడ్డి, అడపాల వెంకటరమణారెడ్డి, తూం సుమిత్‌రెడ్డి, డి.రామ్‌కిరణ్, భాస్కర్‌రెడ్డి, వంగాల లక్ష్మారెడ్డి, నూకం వెంకటేష్, గడ్డమీది సాయి, మూడావత్ భీముడు, పోల వెంకటేష్, పోలం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభలో వెల్లడించని అర్హుల పేర్లు

**నవతెలంగాణ-వలిగొండ**

గ్రామపంచాయతీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరా భరోసా పథకాలలో లబ్దిదారుల ఎంపికను గ్రామసభల్లోని ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది.స్థానికంగా గ్రామసభల్లో లబ్దిదారుల పేర్లను ఈ నెల 21, 22, 23వతేదీల్లో మండలంలో జరిగిన అన్ని గ్రామసభల్లో స్థానిక అధికారులు లబ్దిదారుల పేర్లను ప్రకటించడం లేదు.కేవలం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల పేర్లను మాత్రమే చదివి వినిపించారు.దీంతో గ్రామసభల్లో లబ్దిదారుల్లో ఆవేశం కట్టలు తెంచుకొని అధికారులను నిలదీశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు సగం మాత్రమే చదివి వినిపించారు. తిరిగి పేర్లు రానివారు ఇదే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ అధికారి జగన్నాథం ,గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి సందీప్,ఆర్ఐ కర్నాకర్‌రెడ్డి, ఏపీఓ పరుశరామ్, శృతి తదితర అధికారులు తెలిపారు.



## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం

**నవతెలంగాణ-హుజూర్ నగర్**

అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని మున్సిపల్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి గెల్లి అర్చన రవి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణలోని 16 17, 18, 19 20 వార్డులలో జరిగిన గ్రామ పరిపాలన సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రజా ప్రతినిధులు మరియు అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్యే సహకారం మరువలేనిది'

**నవతెలంగాణ-చిలుకూరు**

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారం మరువలేనిదని నారాయణపురం మాజీ ఎంపీటీసీ శైలజ చినమట్టయ్య అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఎనిమిది లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు మూడు డ్రైనేజీ పనులు ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. నారాయణపురం గ్రామంలో ఎక్కువగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పద్మావతిరెడ్డి సహకారంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పదిరి వీరబాబు, మాజీ వార్డ్ మెంబర్ నాగేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ గోపయ్య, కాంగ్రెస్ నాయకులు లింగస్వామి, రవి పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

**కట్టంగూర్ :** అర్హులందరికి సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని అయిటిపాముల గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ది పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గ్రామ సభల్లో చదివి వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, ఇందులో అనర్హులు ఉంటే వారి పేర్లను లబ్దిదారుల జాబితా నుంచి తొలగించనున్నట్లు తెలిపారు. అర్హులు మిగిలిఉంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని తెలిపారు.మల్లారం, పరడ, ముత్యాలమ్మగూడెం, పామనగుండ్ల, చెర్వుఅన్నారం గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి ముసాయిదా జాబితాను చదివి ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, మండల అధ్యక్షుడు పెద్దిసుక్కయ్య, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్రావు, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశరావు, ఎంఎఓ గిరిప్రసాద్, ఎంఈఓ అంబటి అంజయ్య, డీటీ సుకన్య, ఎంపీఓ చలపతి, ఆర్ఐ కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,ఏపీఓ రాంమోహన్ పాల్గొన్నారు.

# తప్పుల తడకగా ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా

**నవతెలంగాణ-రాజపేట**

గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభల్లో సమర్పించిన నివేదికలు పూర్తిగా తప్పులు తడకగా మారిందని మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, పల్లె సంతోష్‌గౌడ్ విమర్శించారు. గురువారం రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో జరిగిన గ్రామ సభలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం అప్లికేషన్లు తీసుకొని దాదాపుగా సంవత్సరం తర్వాత ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన వారిని ప్రస్తుత గ్రామసభల్లో సమర్పించిన నివేదికలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని అధికారులను నిలదీశారు. అర్హులను ఎంపిక చేసి జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా రాజపేట మండలం మల్లగూడెం గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ప్రజలు కొద్దిసేపు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల జాబితా రైతుబంధు భరోసా సర్వే జాబితా చదివి వినిపించిన సమయంలో ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఏఎస్సై నాయుడు ప్రజలకు నచ్చ చెప్పారు. మల్లగూడెంతో పాటు, రఘునాథపురం బొందుగుల, పాము కుంట కొండ్రెడ్డి చెరువు, పుట్టగూడెం గ్రామాలలో కూడా ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్, తహసీల్దార్ దామోదర్,ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్, ఎంఈఓ చందా రమేష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ అధికారి శాంత నిర్మల, ఏవో పద్మజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బీబీనగర్‌లో..



రాజపేటలో..

### ఆందోళనల మధ్య కొనసాగిన గ్రామసభలు

**బీబీనగర్ :** ప్రభుత్వం పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా, పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా గ్రామసభలు పూర్తిగా ఆందోళన, నిరసనలతో కొనసాగాయి.గురువారం మూడో రోజు కూడా అదే తంతుగా మారింది. బీబీనగర్ మండల కేంద్రంలో పాటు వెంకిర్యాల, కొండమడుగు, పల్లెగూడం, మహదేవ్‌పుర్ గ్రామాలలో గ్రామసభలను సంబంధిత అధికారులు నిర్వహించగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఆందోళన చేపట్టారు, అధికారులను నిలదీశారు, అర్హులైన వారికి కాకుండా అనర్హులను ఎంపిక చేశారని నిలదీశారు ప్రతి సంక్షేమ పథకంలోనూ లబ్దిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదని ఆరోపించారు.మండలకేంద్రంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీధర్‌లపై అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తిరగబడి పథకాలపై నిలదీశారు. దీంతో గ్రామసభ నిర్వహణ జరిగేటట్టుగా కనపడకపోవడంతో అధికారులు పోలీసుల సహకారం కోరడంతో పోలీసులు జోక్యం చేసుకొని గ్రామసభ సజావుగా జరిగే విధంగా గొడవలు సద్దుమణిగించారు.అనంతరం లబ్దిదారుల ఎంపిక లిస్టులో పేర్లు రానాటువంటి వారి నుండి తిరిగి దరఖాస్తులను తీసుకున్నారు.

### లబ్దిదారులు జాబితా ఏకగ్రీవ ఆమోదం

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపాలిటీ 9వ వార్డు నందపురంలో గురువారం వార్డు అధికారి పాల్వాయి వెంకన్న అధ్యక్షతన ప్రజా పాలన-గ్రామసభ నిర్వహించారు.ఈ సభలో ప్రభుత్వం యొక్క ప్రతిష్టాతకమైన పథకాలైనటువంటి 1) రైతు భరోసా, 2) కొత్త రేషన్ కార్డులు,3) ఇందిరమ్మ ఇండ్లు పథకాల కి అర్హులైన లబ్ధిదారుల యొక్క జాబితాను గ్రామసభలో చదివి వినిపించి గ్రామసభ యొక్క తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ కన్నబోయిన రేణుక లక్ష్మయ్య, మున్సిపల్ మేనేజర్ కోట రాజు, డిప్యూటీ తాసిల్దార్ జాన్ మహమ్మద్, బిల్ కలెక్టర్ లోడంగి సొమ్ములు,కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ కన్నెబోయిన మల్లయ్య, డైరెక్టర్ లోడే ఐలయ్య,సీనియర్ నాయకులు కన్న బోయిన లక్ష్మయ్య, భూక్య భిక్ష, మాజీ డైరెక్టర్ మొగుళ్ళ సోమనర్సయ్య,రాములు, కొమిరెల్లి, యూత్ నాయకులు కొమ్ము ప్రవీణ్, భూక్య పరదేశి నాయక్, భూక్య కుమార్, పాల్గొన్నారు.

### .ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-సూర్యాపేట**

విద్యుత్ శాఖలో వివిధ హోదాలలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ అమలు చేయాలని టీఆర్ కెవిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద ఆర్టిజన్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి నాలుగు రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన ఆర్టిజన్ ఉద్యోగులకు మద్దతుగా దీక్షలో పాల్గొని ఉద్యోగులకు మద్దతు ప్రకటించి మాట్లాడారు.అనంతరం కంపెనీ కమ్ డిస్టిక్ సెక్రటరీ మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు విశ్వనాథచారి, డివిజన్ సెక్రెటరీ తోట శ్రీనివాస్, ఆర్టిజన్ల జిల్లా కన్వీనర్ కొండా నకులుడులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ కెవిఎస్ నాయకులు భరత్, రాజేష్ ఖన్నా, శ్రీనివాస రావు,ఆర్టీజన్స్ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ ఎన్నమల్ల నరేందర్, ఆర్టీజన్స్ జిల్లా జేఏసి చైర్మన్ మేడి మారయ్య,జిల్లా కన్వీనర్ కొండా నకులుడు, వైస్ చైర్మన్ చినపంగి తిరపతయ్య,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిగుంపుల యాకయ్య,డివిజన్ కన్వీనర్ దయాకర్‌రెడ్డి, సత్యబాబు పాల్గొన్నారు.

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా తయారు చేయాలి

**నవతెలంగాణ-భువనగిరి**

మార్చి 2025 లో జరగబోవు పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా తయారు చేయాలని కలెక్టర్ హనుమంతరావు ప్రభుత్వ, స్థానికసంస్థల, ఆదర్శ పాఠశాలల, కేజీబీవీలు, సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జూమ్ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని తెలియజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ముఖ్యంగా సీ గ్రేడ్ విద్యార్థులను పరీక్షలో ఉత్తీర్ణలయ్యే విధంగా ఉపాధ్యాయులచే తర్ఫీదు ఇవ్వాలని సూచనలు చేశారు.విద్యార్థులకు పంపిణీ చేయబడిన అభ్యాస దీపికల ద్వారా ప్రాక్టీస్ చేయించాలని, తరచూ స్లిప్ టెస్టులు పెట్టి వారిలో పరీక్షల పట్ల భయం తొలగించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సత్యనారాయణ, సహాయ సంచాలకులు ఎన్ ప్రశాంత్‌రెడ్డి, జిల్లా కామన్ పరీక్షల సెక్రెటరీ పాండు నాయక్, అకామిక్ మానిటరింగ్ అధికారి జె శ్రీనివాసుల, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, కమ్యూనిటీ మొబైల్జింగ్ కోఆర్డినేటర్ లింగారెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

**నవతెలంగాణ-రామన్నపేట**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అద్భుతాయని కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. గురువారం రామన్నపేటమండలంలోని సిరిపురం గ్రామసభను ఆకస్మికంగా సందర్శించారు.రైతుభరోసా, ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు గ్రామసభను గ్రామసభలో కౌంటర్లను, దరఖాస్తులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో టీం హెడ్‌పీఆర్‌ఏఈ గాలయ్య, రెవెన్యూ అధికారి శోభ, ఏఈఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఐసీడీఎస్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని జెడ్‌పీహెచ్‌ఎస్‌లో అంగన్వాడీ కేంద్రం మొదటిసెంటర్‌కు గురువారం ఐసీడీఎస్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ అనితారామచంద్రన్, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి కేంద్రాన్ని సందర్శించారు.అంగన్వాడీ కేంద్రం పిల్లలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రీ స్కూల్ మెటీరియల్‌ను చూశారు. ఆహార పంపిణీ పరిశీలించి మంచిగా ఉందని, హెచ్‌టీఎస్ యాప్‌ను చెక్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కృష్ణానాయక్, అంగన్వాడీ టీచర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎం విద్యార్థులకు అభినందన

**నవతెలంగాణ-నకిరేకల్**

పట్టణంలోని ఏవీఎం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జటావత్ కృష్ణుడు, నామ నిఖితలు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. గురువారం ఎంఈఓ మేక నాగయ్య ఎంఆర్‌సీభవనం ఆవరణలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక, శారీరకశక్తిని పెంపొందించడంతోపాటు ఆయురారోగ్యాలను అందజేస్తుందన్నారు.మనసు చురుకుగా పనిచేసే చదువులో ముందుండేందుకు దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏవీఎం కళాశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్న శ్రీకాంత్‌రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నిమ్మల శంకర్‌గౌడ్, ఆఫీస్ సిబ్బంది శ్యామ్, రవి పాల్గొన్నారు.